జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 3 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 299 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్‌టిక్కెట్లు

### ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం


హైదరాబాద్,జనవరి2 (ప్రజాజ్యోతి): ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేందుకు తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్లను విద్యార్థుల తల్లిదండ్రుల

మిగతా1 2లో..

## పొగమంచుతో పది విమానాలు రద్దు

హైదరాబాద్,జనవరి2 (ప్రజాజ్యోతి): ప్రతికూల వాతావరణం వల్ల శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళ్లాల్సిన 10 విమానాలు రద్దు అయ్యాయి. ముంబయి, బెంగళూరు, విశాఖ, కోయంబత్తూర్, కోల్‌కతా, కోచి, వారణాసి, ఇండోర్, పట్నా, గువాహటికి వెళ్లే విమాన సర్వీసులను రద్దు చేస్తూ

మిగతా 2లో..



# మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

## గోదావరి జలాలతో నిరంతరంగా ప్రవాహం

- మూసీ పరివాహకరంలో నైట్ బజార్‌ల అభివృద్ధి
- నిర్వాసితులకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం
- మూసీ పొడువునా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- అంతర్జాతీయ కన్సల్టెంట్లతో ప్రణాళికలు
- డిపిఆర్ సిద్ధం కాగానే ఎమ్మెల్యేలకు వివరణ
- కొందు కావాలనే మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- అసెంబ్లీలో మూసీ అభివృద్ధిపై సీఎం రేవంత్ వివరణ

హైదరాబాద్ మహానగర అభివృద్ధిలో అత్యంత కీలకమైన మూసీ నది పునరుజ్జీవనంపై తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. మార్చి 31వ తేదీలోగా ప్రాజెక్టు అంచనాలు పూర్తి చేసి, టెండర్లు పిలవడం ద్వారా అభివృద్ధి పనులను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశంపై జోక్యం చేసుకున్న సీఎం, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ప్రభుత్వ విస్తృత లక్ష్యాలను, ప్రణాళికలను సభ్యులకు వివరించారు.



హైదరాబాద్,జనవరి 2(ప్రజాజ్యోతి): మూసీ పునరుజ్జీవనంతో హైదారబాద్ ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు, మెరుగైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మూసీ పొడువునా గోదావరి నీటిని పారించి సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ క్రమంలో నిర్వాసితులకు పునరావసం కూడా కల్పిస్తామని అన్నారు. నిజాం ఎంతో ముందుచూపుతో మూసీ పొడవునా మంచి కట్టడాలు కట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో జరగిని చర్చలో సీఎం మాట్లాడారు. గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని

మిగతా 2లో..

## జలజగడం పరిష్కారానికి కమిటీ

- తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారం
- ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం
- ఇరు రాష్ట్రాల అధికారులకు కమిటీలో చోటు

న్యూఢిల్లీ,జనవరి2(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉ ఒడనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే,

మిగతా 12లో..

## జలవివాదాల పరిష్కారానికి చొరవ

- కేంద్రప్రభుత్వం సంపూర్ణ సహకారం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జనవరి2(ప్రజాజ్యోతి): జల వివాదాల పరిష్కారానికి కేంద్రప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల

మిగతా 2లో..



## కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే

- రేవంత్ భాష తీరు దారుణం
- కేసీఆర్‌ను ఉరి తీయాలంటారా?
- అలా అయితే రేవంత్‌ను పదిసార్లు ఉరితీయాలి
- హరీష్ రావు బబుల్ షూటర్ మాత్రమే
- మీడియాతో చిట్‌చాట్‌లో కవిత సంచలన వ్యాఖ్యలు

12లో

## మూసీ ప్రణాళికపై స్పష్టత ఏదీ?

- వ్యయంపైనా గందరగోళ వ్యాఖ్యలు
- నిర్వాసితులకు అన్యాయం చేస్తే అడ్డుపడతాం
- బుల్‌డోజర్లను అడ్డుకుంటామన్న హరీష్ రావు
- మూసీకంటే కంపుగా రేవంత్ వ్యాఖ్యలు: హరీష్
- అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్
- గన్‌పార్క్ వద్ద ధర్నా..ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు
- సభలో మాట్లాడనీయకుండా మైక్ కట్ చేస్తారా?
- స్పీకర్ తీరుపై ఎమ్మెలే హరీష్ రావు అసహనం
- యూరియా కొరతపై వాయిదా తీర్మానం
- తిరస్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- చర్చించాల్సిందేనంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్టు
- యూరియల కొరతపై ప్లకార్డులతో బిఆర్ఎస్ ప్రదర్శన
- అప్లకార్డుల ప్రదర్శనను అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్,జనవరి2(ప్రజాజ్యోతి): మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు డబ్బులు ఎక్కడి నుంచి తెస్తున్నారని అడిగారు. ఒకసారి లక్ష కోట్లు అన్నారని.. మరోసారి లక్షన్నర కోట్లు అన్నారని తెలిపారు. మూసీ సుందరీకరణకు ఒరిజినల్ వ్యయమెంత అని నిలదీశారు.రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణ కోసం ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు కూల్చివేశారని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితు లందరికీ ఇండ్లు ఇచ్చారా అని అడిగారు. ప్రాజెక్టు కోసం ఎంత

మిగతా 2లో..

## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు

- నెలాఖరులో నోటిఫికేషన్ ఛాన్స్
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి



హైదరాబాద్,జనవరి2 (ప్రజాజ్యోతి): ఈ నెలాఖరు కల్లా మున్సిపాలిటీల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని మున్సిపల్ ఎన్నికలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్‌చాట్ చేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ నేతల వ్యవహార శైలి చూస్తున్నామని.. వారి పంతం నెగ్గించుకోవడానికి ఏమైనా చేస్తారని విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడే ముఖం బీఆర్ఎస్ నేతలకు లేదని ఎద్దేవా చేశారు. తమ తప్పు ఉంటే అసెంబ్లీలో నిరూపించాలని సవాల్ విసిరారు.

మిగతా 2లో..

## మాంజా పంజా.. తస్మాత్ జాగ్రత్త

- చైనా మంజా వాడితే కఠిన చర్యలు
- సోదాలు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు

హైదరాబాద్,జనవరి2(ప్రజాజ్యోతి): నైలాన్ 'చైనీస్' మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై

మిగతా 12లో..

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- డీజీపీ శివధర్ రెడ్డి ముందు ముఖ్య నేత బర్సే దేవా.. లొంగుబాటు

హైదరాబాద్,జనవరి2 (ప్రజాజ్యోతి): మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టు నేతల పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. పలువురు కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, పార్టీ బలహీనపడటం, ఆరోగ్య సమస్యలు ఇతరత్రా కారణాలతో గత

మిగతా 12లో..

## మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే లక్ష్యం

- జీహెచ్ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందిస్తాం
- పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపై శ్రీధర్ బాబు
- నిపుణుల సలహాతో ముందుకు వెళ్లాలన్న కూనంనేని

హైదరాబాద్,జనవరి2(ప్రజాజ్యోతి): మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీలో పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపై చర్చలో శ్రీధర్ బాబు మాట్లాడారు. జీహెచ్ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. హైదరాబాద్‌ను మళ్లీ ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిర్ణయించలేదని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే గ్రేటర్ విలీనం జరిగిందన్నారు. మూసీ

మిగతా 2లో..

## మూసీ ప్రణాళికలను స్పష్టం చేయాలి

- పేదలకు అన్యాయం జరగకుండా చూడాలి
- అసెంబ్లీలో ఎఐఎం సభ్యుడు అక్బరుద్దీన్

హైదరాబాద్, జనవరి2(ప్రజాజ్యోతి): మూసీ ప్రక్షాళనతో నిరుపేదల బతుకులు చితికిపోవద్దని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. అసలు మూసీ ప్రక్షాళన ఎక్కడి నుంచి ఎక్కడి వరకు చేస్తారని ప్రశ్నించారు. వికారాబాద్ నుంచి గండిపేట వరకు ప్లాన్స్ ఏంటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ ప్రక్షాళనపై జరిగిన చర్చలో

మిగతా 12లో..



## అసెంబ్లీ సమావేశాల బహిష్కరణ

- నేడు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- బిఎసి నిర్ణయాలకు విరుద్ధంగా సమావేశాల నిర్వహణ
- మీడియాతో బీఆర్ఎస్ ఎమ్మెలే హరీష్ రావు వెల్లడి

హైదరాబాద్,జనవరి2(ప్రజాజ్యోతి): అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు, స్పీకర్ వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. శాసనసభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం గన్‌పార్క్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హరీశ్‌రావు నిరసన తెలిపారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి బయటకు వచ్చాం. ప్రజాస్వామ్య విలువలకు అధికార పక్షం పూర్తిగా తిలోదకాలు ఇచ్చింది. బీఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధంగా సభ నిర్వహిస్తున్నారు. సభను సీఎం రేవంత్ బూతుల మయం చేశారు.

మిగతా 12లో..

## గూడ్స్‌కి వాహనాలపై 7.5శాతం లైఫ్‌టాక్స్

- ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్ ఏర్పాటు
- వాహనసారథిలో చేరిన తెలంగాణ రాష్ట్రం
- రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,జనవరి2 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో మోటారు వాహనాల పన్ను విధానంలో మార్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం రవాణా శాఖలో తెలంగాణ మోటారు వాహనాల పన్ను సవరణ చట్టంపై శాసన సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 4 వీలర్ తేలికపాటి గూడ్స్ వాహనాలకు త్రైమాసిక టాక్స్ ఉండేదని ప్రస్తావించారు. రవాణా శాఖ నిపుణులతో చర్చించి గూడ్స్‌కి సంబంధించిన వాహనాలపై లైఫ్ టాక్స్ విధిస్తూ 7.5 శాతానికి అమలు చేశామని వివరించారు. ఇది కొత్తగా రిజిస్ట్రకనేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టంచేశారు.

మిగతా 12లో..



# సంపాదకీయం

## విప్లవాత్మక నిర్ణయాలకు ఇదే సమయం!

క్యాలెండర్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రజల జీవితాలు ఏ మేరకు మారాయి..ఎంతమేరకు మనం చేసిన పాలన ప్రజల ఇతోధిక అభివృద్ధికి దోహదపడిందో అన్నది పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏటేటా ప్రజల జీవనం ఛిద్రం అవుతున్నా, సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల దేశం నానాటికీ దిగజారి పోతోంది. అన్ని రంగాలు కుదేలవుతున్నాయి. ప్రధానంగా విద్య,వైద్యరంగాల్లో పెనుమార్పులు ఏవీ కానరావడం లేదు. ఇదంతా కేవలం పాలకులు లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే చూడాలి. ప్రభుత్వాలు వస్తున్న ఆదయాలను అభివృద్ధి వైపు కాకుండా ఓటు బ్యాంక్‌కు ఉయోగపడే పథకాలకు మళ్లించడం వల్ల అప్పుల్లో కూరుకుపోతున్నాం. దేశం యావత్తూ ఇదే పరిస్థితి ఉంది. సంక్షేమం పేరుతో చేస్తున్న విన్యాసాల కారణంగా పురోగమనం తగ్గింది. కనీసం రోడ్లు వేయలేని దురవస్థలు చూస్తున్నాం.తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితులు ఆందోళనకరంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగడం లేదు. మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంతర్పణ కొనసాగుతోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. 2025లో జరిగిన తీరును చూస్తూ 2026లో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడానికి లేదు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం, కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీకృత మవ్వడం, మరోవైపు కోట్లాది మంది కూడు,గూడు,గుడ్డ,విద్య-వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు దానికి భిన్నంగా తమ పాలన సాగిస్తున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను పెంపొందించాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్‌కోడ్‌లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఏపి రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా భూమి చుట్టే తిరుగోతంది. రెండేళ్లు కావస్తున్నా ఉన్న భూమితో సరిపెట్టుకోకుండా రియల్ వ్యాపారం వైపు చంద్రబాబు పరుగులు తీస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటివి జవాబులేని ప్రశ్నలుగానే మిగిలాయి. ఈ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజలకు న్యాయం కోసం గళమిప్పే శక్తుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం బరితెగించడం చూస్తున్నాం. ఇకపోతే దేశంలో దళితులు, ఆదివాసులు, మహిళలు ఎదుర్కొంటున్న దాడులకు ముగింపు పలికి, సమానత్వం నిజంగా అమలుకావాలన్నది ప్రజల ఆకాంక్ష. జల్, జంగల్, జమీన్‌పై కార్పొరేట్ ఆక్రమణలు ఆగాలి. అటవీ భూముల రక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ జరగాలి. పట్టణాల్లో కాలుష్యం, కొండల విధ్వంసం, ప్రక తి వనరుల దోపిడీ వంటివి కేవలం పర్యావరణ సమస్యలు కావు. ఇవి జీవన, సామాజిక న్యాయ సమస్యలు. సామాన్యులను పట్టం కట్టే పర్యావరణ న్యాయంవైపు దేశం మళ్లాల్సింది. దేశ ఎన్నికల ప్రక్రియ నూతన ఏడాదిలోనైనా నిజమైన, నిష్పక్షపాతపు ప్రజాస్వామ్యంగా మార్చాలి. దొంగ ఓట్లను, చొరబాటుదారుల ఓట్లను తొలగించాల్సిందే. అలాగే ఉచిత పథకాలను తగ్గించి, అభివృద్ధికి నిధులు వెచ్చించాలి. అదేపనిగా లెక్కుకు మించి పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులను తొలగించాలి. కొత్త సంవత్సరం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆశావహ మలుపు తీసుకునేలా కార్యాక్రమాలను విస్తరించాలి. కేవలం పేదలకు మాత్రమే నేరుగా పథకాలు అందించాలి. దుబారా పథకాలను తగ్గించాలి. అప్పుడే దేశం బాబుపడగలదు.

# మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

మొదటిపేజీ తరువాయి..

రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని దుర్భర పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సిఎం తెలిపారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్‌స్టలెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉందని, అందులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నామని వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతి నది అభివృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదని రేవంత్ వివరించారు. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు



తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మూసీకి అడ్డంగా పడుకుంటామంటున్న వారు..మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్రాంతిలోగా తొలి దశ డీపీఆర్‌పై క్లారిటీ ఇస్తామని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 51 కి.మీ మూసీ అభివృద్ధి చేస్తామని వివరించారు. 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. మీరాలం ట్యాంక్ కూడా మూసీ అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని మండిపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామని చెప్పారు. మూసీ నది కలుషితం కారణంగా నల్లగొండ జిల్లాలో ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాదిగా విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఏడాదంతా మూసీలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఆలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చి నిర్మిస్తామని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే మూడు నెలల్లో అంచనాలు ఫైనల్ చేస్తామని ప్రకటించారు. ఏడీబీ బ్యాంకు రూ.4,100 కోట్ల రుణం ఇస్తుందన్నారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. డిపిఆర్ పూర్తయ్యాక అసెంబ్లీలో చర్చిస్తామని, సభ్యుల సూచనలు కూడా స్వీకరిస్తామని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పాలని సూచించారు. పేదలకు మంచి ఇళ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. తాము మంచి పని చేయాలనుకుంటున్నాం? మీ సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. డీపీఆర్ సిద్ధమయ్యాక ఎమ్మెల్యేలందరికీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి సలహాలు తీసుకుంటామని గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# మూసీ ప్రణాళికపై స్పష్టత ఏదీ?



మొదటిపేజీ తరువాయి..

ప్రైవేటు భూమిని సేకరిస్తున్నారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రూ.14.50 లక్షల చొప్పున నిర్వాసితులకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అలాగే 200 గజాల ఇంటి స్థలం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మరి నిర్వాసితులకు కేసీఆర్ కట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసీలోకి నీళ్లు తీసుకొస్తామని మంత్రి చెప్పారని హరీశ్‌రావు తెలిపారు. రెండున్నర టీఎంసీల గోదావరి జలాలను ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ నుంచి తీసుకొస్తున్నారా? లేదా గాలిలో నుంచా అని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు ఎంత ఖర్చు పెట్టాలని ప్రభుత్వం అనుకుంటుందో సమాధానం చెప్పాలన్నారు. మూసీలోకి మురుగునీరు రాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంలో 30కి పైగా ఎస్టీపీలు నిర్మించామని, వికారాబాద్‌లో కూడా ఎస్టీపీలు నిర్మించామని తెలిపారు. కానీ అవి ఇప్పుడు పనిచేయడం లేదన్నారు. ఇటీవల వచ్చిన మూసీ వరదలపైనా హరీశ్‌రావు అనుమానం వ్యక్తం చేశారు. అసలు జంట జలాశయాల్లోకి ఎంత వరద నీరు వస్తుందో తెలుసా అని ప్రశ్నించారు. ఒకేసారి ఉద్దేశపూర్వకంగా జలాశయాల గేట్లు ఎత్తారా అని నిలదీశారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ఇండ్లను ముంచడానికే గేట్లు తెరిచారా అని అడిగారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లు కూల్చివేస్తే బీఆర్ఎస్ ఊరుకోదని హెచ్చరించారు. అవసరమైతే బుల్డోజర్ల కింద పడుకుని కూల్చివేతలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. సీఎం మాట్లాడిన తర్వాత సభలో మాట్లాడేందుకు, నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆరోపించారు. సభలో ప్రభుత్వం పెట్టే బిల్లులపై చర్చకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేల ప్రవేశద్వారం వద్ద వారు ఆందోళనకు దిగారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారంటూ నినాదాలు చేశారు. అనంతరం గన్‌పార్క్ వద్దకు వెళ్లి అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. సభలో సభ్యులకు సమాన హక్కులుంటాయని.. వాటిని స్పీకర్ కాపాడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఏడు రోజుల సభ నిర్వహణపై బీఏసీలో చర్చకు రాలేదని చెప్పారు. సభలో చర్చించే అంశాలను 24 గంటల ముందు పంపాలని డిమాండ్ చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వడం లేదని ఆక్షేపించారు. నిరసనలు తెలిపేందుకు మైక్ ఇవ్వకపోవడం.. ప్రతిపక్షం గొంతు నొక్కడమేనన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో నిరసన తెలపడం ప్రతిపక్ష సభ్యుల హక్కు అని చెప్పారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఏకపక్ష వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అసెంబ్లీ నుంచి గన్‌పార్క్ వద్దకు కాలినకడన వచ్చిన ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఇది శాసనసభనా? గాంధీ భవనా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో మూసీ సుందరీకరణ అంశంపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం వ్యాఖ్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. కానీ అందుకు స్పీకర్ నిరాకరించడంతో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు మూసీ కంటే కంపుగా ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సభలో ఉన్న సభ్యులందరికీ సమానమైన హక్కులు ఉంటాయని ఆయన తెలిపారు. సభ్యుల హక్కులను కాపాడాల్సింది స్పీకరేనని స్పష్టం చేశారు. ఏడు రోజులు సభ నడుపుతామని బీఏసీలో చర్చించామని హరీశ్‌రావు తెలిపారు. కానీ బీఏసీ కాపీలో 7 రోజులు అని ఎక్కడా లేదని పేర్కొన్నారు. సభ ఎజెండా వివరాలు అర్ధరాత్రి 2 గంటలకు వస్తే.. సభ్యులు ఎలా ప్రిపేర్ అవుతారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రెండోరోజు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. యూరియా కొరతపై చర్చ జరపాలంటూ బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. దీంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ సభ్యుల నిరసనపై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో ఇలా చేయడం సరికాదన్నారు. ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రతీ అంశంపై జవాబు చెబుతామని తెలిపారు. ప్రశ్నోత్తరాలు జరుగుతున్నాయని... ముఖ్యమైన అంశాలపై చర్చించాల్సి ఉందన్నారు. సభకు సహకరించాల్సిందిగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మంత్రి శ్రీధర్ కోరారు. సభ్యుల ఆందోళనల నడుమే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. అంతకుముందు అసెంబ్లీ మెంబర్స్ ఎంట్రీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేశారు. యూరియా కొరతపై చర్చించాలంటూ ప్ల కార్డ్స్ ప్రదర్శిస్తూ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. రాష్ట్రంలో యూరియా కొరతపై శాసనసభలో బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులు, ఎరువుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానల వల్ల కలుగుతున్న నష్టాలపై సభలో వెంటనే చర్చ చేపట్టాలని ఎమ్మెల్యేలు కేటీఆర్, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్ కోరారు. ఈ మేరకు తెలంగాణలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులపై సభలో వెంటనే చర్చ జరపాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాయిదా తీర్మానం పెట్టారు. యూరియా కొరతకు నిరసనగా ప్లకార్డులు పట్టుకుని శాసనసభలో నిరసన తెలిపారు. షాపుల్లో దొరకని యూరియా యాప్‌ల్లో దొరుకుతుందా?, కాంగ్రెస్ వచ్చింది.. యూరియా కొరత వచ్చిందని ప్లకార్డులు ప్రదర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ప్లకార్డులతో శాసన సభకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. ప్లకార్డులతో లోనికి వెళ్లవద్దని సూచించారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగింది. నేను మాట్లాడిన తర్వాతనే మీకు సరెండర్ లీవ్‌ల డబ్బులు వచ్చాయి.. ఇప్పుడు యూరియా మీద కూడా రైతుల పక్షాన మాట్లాడితేనే యూరియా వస్తుందని ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. యూరియా కొరతపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు.ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగింది.

# మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

విషయంలో సీఎం ఎవరి పేర్లు ప్రస్తావించలేదు. పేర్లు ప్రస్తావించనప్పుడు భారత రాష్ట్ర సమితి సభ్యులు ఎందుకు స్పందిస్తున్నారు. మూసీ విషయంలో సభ్యుల సూచనలు స్వీకరిస్తామని సీఎం చెప్పారు. గ్రేటర్‌ను ఎన్ని కార్పొరేషన్లుగా విభజించాలో అందరి అభిప్రాయాలు తీసుకుని ముందుకెళ్తాం. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రాథమికంగా అనుకుంటున్నాం. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ



ఇండెక్స్ 174 పాయింట్లు ఉంది. నగరంలో గాలి నాణ్యత ముమ్ముందు మరింత పడిపోకూడదని భావిస్తున్నాం. కాలుష్యం మరింత పెరిగిపోకూడదనే.. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించే ప్రక్రియ చేపట్టాం అన్నారు. హైదరాబాద్‌ను 360 డిగ్రీలు కవర్ చేసేలా.. మెట్రో విస్తరణ చేపట్టాలని నిర్ణయించాం. అనుమతులు, నిర్వహణలో సమస్యలు రావొద్దనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేస్తోంది. హైదరాబాద్‌లో ముమ్ముందు మొత్తం ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం అని మంత్రి వెల్లడించారు. జీహెచ్ఎంసీలో వార్డుల సమస్య ఉంటే పరిష్కరిస్తాం. ఇప్పటికే 8 మంది జోనల్ కమిషనర్లను నియమించాం. హైదరాబాద్ పరిపాలన కోసం ప్రత్యేకంగా ఇద్దరు ఐఏఎస్ అధికారులను నియమించాం. గత ప్రభుత్వం సిబ్బందిని నియమించకుండానే జిల్లాలను 33కి పెంచింది. 33 కలెక్టరేట్‌లను నిర్మించింది కానీ.. వాటిలో సిబ్బంది లేరు. ఈ ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ద్వారా కలెక్టరేట్లలో సిబ్బందిని నియమించాం. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచింది. ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు ఉంటే.. అది కూడా తొలగించారని శ్రీధర్ బాబు అన్నారు. మున్సిపాలిటీల విలీనంతో హైదరాబాద్.. అతిపెద్ద నగరంగా అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందని సీపీఐ ఎమ్మెల్సీ కూనంనేని సాంబశివరావు అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. వికేంద్రీకరణలో జాగ్రత్త వహించాలని, పరిపాలన సామర్థ్యాన్ని సరిచూసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రపంచ మహానగరంగా మారాలని గొప్పలకు పోతే తిప్పలు తప్పవన్నారు.

మౌలిక సమస్యలు ఎలా పరిష్కరించాలన్న దానిపై ఆలోచన చేయాలని చెప్పారు. వర్షాకాలంలో చిన్న వర్షాలకే హైదరాబాద్‌లో ట్రాఫిక్‌జామ్ అవుతుందన్నారు. జిల్లాలు మహానగరంలో విలీనం అవుతున్నాయని, ప్రపంచంలో ఉన్న సౌకర్యాలు కల్పించే అవకాశముందని చెప్పారు. దీనిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. కాలుష్య, డ్రైనేజీ, రోడ్డు వంటి అంశాలపై మేధావులతో చర్చించాలని చెప్పారు.

# తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్‌టిక్కెట్లు

మొదటిపేజీ తరువాయి..

వాట్సాప్‌కి పంపనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో 45 రోజుల నుంచి రెండు నెలల ముందే తల్లిదండ్రుల వాట్సప్‌నకు వారి పిల్లల హాల్‌టికెట్లను పంపనున్నారు. తద్వారా హాల్ టికెట్‌లో తప్పొప్పులను ముందే గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులు హాల్‌టికెట్‌లో ముద్రించిన వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కి సమాచారం ఇవ్వాలని ఇంటర్ బోర్డ్ ఓ ప్రకటనలో తెలిపింది. హాల్‌టికెట్ నంబర్, పరీక్షా కేంద్రం చిరునామాతో పాటు ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో తల్లిదండ్రులకు తెలియజెప్పడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. అధిక శాతం తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్ ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

# పొగమంచుతో పది విమానాలు రద్దు

మొదటిపేజీ తరువాయి..

డీజీసీఏ నిర్ణయం తీసుకుంది. శుక్రవారం.. తెలంగాణలో భారీగా పొగమంచు కమ్ముకుంది. హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్- బెంగళూరు హైవేలపై దట్టంగా అలుముకోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. పొగమంచుతో హైదరాబాద్-బెంగళూరు హైవేపై నాలుగు లారీలు పరస్పరం ఢీకొన్నాయి. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. శంషాబాద్ నుంచి పాలమాకుల వరకు సుమారు 10 కి.మీ మేర ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఔటర్ రింగ్ రోడ్డుపైనా పొగమంచుతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# జలవివాదాల పరిష్కారానికి చొరవ

మొదటిపేజీ తరువాయి..

పరిష్కారానికి ఓ కమిటీని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆ కమిటీని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నోటిఫై చేసిందని తెలిపారు. కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా తెలుగురాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు ఉన్నారని వివరించారు. ఈ మేరకు శుక్రవారం ఓ



ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వినియోగంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి సంబంధించిన కమిటీని ఇవాళ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోట్గి÷ చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం.. సహకార సమాఖ్య విధానంతో.. గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కమిటీకి కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వం వహించనున్నారు.

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

మూసీ అంశంలో బీఆర్ఎస్ నేతలే రన్నింగ్ కామెంటరీ చేశారని ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభావం కోల్పోయిందని.. ఉనికి కాపాడుకోవడానికి ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.రేగా పథకంపై, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేక బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. పేదవారి పథకం గురించి బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థులకు వేడి నీటిని అందించడానికి సోలార్ పవర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఇందుకోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో కనీసం గౌరవం ఇవ్వలేదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పరీక్షల్లో భయాన్ని వీడాలి ముండాలా విలాస్ సైకాలజీ నిపుణులు



**సారంగాపూర్, జనవరి 02, ప్రజా జ్యోతి :** మండలం కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో కెరీర్ గైడెన్స్ సైకాలజీ నిపుడు ముండల విలాస్ విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. పరీక్షల్లో భయాన్ని, ఒత్తిడిని జయించే ప్రాక్టికల్ టెక్నిక్స్ బోధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు భవిష్యత్ కు మొదటి మెట్టు అని తెలిపారు. అబ్దుల్ కలాం, శ్రీనివాస రామానుజన్ లాంటి వారు వైఫల్యం నుండి విజయం పొందారని తెలిపారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ పరీక్షలంటే భయం పూర్తిగా పోయిందని, అత్మ విశ్వాసం వచ్చిందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమం లోప్రిన్సిపాల్ విజయ ఉపాధ్యాయులు, రాజేందర్, రజినిదేవీ, కవిత, సారిక ఉన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు-2026

- వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ
- రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుని యొక్క బాధ్యత జిల్లా ఎస్పీ

**నిర్మల్, జనవరి 02 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు-2026 సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల,ఆర్ టి ఓ దుర్గా ప్రసాద్ అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,రవాణా శాఖ అధికారులు కలిసి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 01.01.2026 నుండి 31.01.2026 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..** రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వాహనదారుడు, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖతో పాటు రవాణా శాఖ అధికారులు సమన్వయంతో నెల రోజుల పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాహనదారులకు సలహాలు, సూచనలు ఇవ్వడం, విద్యాసంస్థలు,



గ్రామాలు, పట్టణాల్లో ప్రచార కార్యక్రమాలు, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఆవిష్కరణలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి దుర్గా ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు, ఆసిఫ్, అక్షయ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన శ్రీహరి రావు



**నిర్మల్, జనవరి 02 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొందడంపై శ్రీహరి రావుని సీఎం అభినందించారు. మున్సిపల్ ఎన్నికల్లోను విజయ దుందుభీ మోగించాలని అన్నారు.

## రవళి తలస్మియా ప్రాణాపాయం తప్పింది






**నిర్మల్, జనవరి 02 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా మున్యాల్ మండలం దస్తురాబాద్ గ్రామంకు చెందిన 20 సంవత్సరాల యువతీ రవళి తలస్మియా రోగంతో తల్లడిల్లిపోతుండగా రాత్రి 11 గంటలకు తెలంగాణ ముస్లిం ఏక్తా సోషల్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర హెల్త్ అడ్వైజర్ తలస్మియా సొసైటీ అధ్యక్షుడు మన్సూర్ కి ఫోన్ రాగానే రవళి ఆరోగ్యం చాలా ప్రమాద స్థితిలో ఉండటం వల్ల మన్సూర్ తెలంగాణ ఏక్తా సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ముజాహిద్ ని పిలిపించి డి.ఎం.హెచ్.వో నిర్మల్ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ గోపాల్ సింగ్ కి మాట్లాడి వెంటనే గోపాల్ సింగ్,రాజేందర్ స్పందించి నిర్మల్ నుంచి వెంటనే అంబులెన్స్ పంపి ఆ యువతీని ఏరియా హాస్పిటల్ కి అంబులెన్సు లో తీసుకొని వచ్చి ట్రీట్మెంట్ చేసి ప్రాణాపయస్థితి నుండి కాపాడిన అధ్యక్షులు షేక్ ముజాహిద్ కృతజ్ఞతలు తెలిపారు. మన్సూర్, సాజిద్ అల్మాస్ షేక్ ముజాహిద్ రవళిని కలిసి మా సొసైటీ మీ వెంట ఎప్పుడూ ఉంటది, ఏమైనా అవసరం ఉంటే మాకు ఫోన్ చేసి మాట్లాడాలని తెలిపారు.

## కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకట స్వామిని కలిసిన ఆ దిలాబాద్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్

### జిల్లా అభివృద్ధిపై వినతి పత్రం



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 2, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపా ధి శిక్షణ, కర్మాగారాల, గనులు & భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిని అది లాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో అదిలాబాద్ జిల్లాకు సంబంధించిన సమగ్ర అభి వృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్ర మాలపై విస్తృతంగా చర్చ జరి గింది. జిల్లాలో స్థానిక యువ తకు ఉపాధి అవకాశాలు, మౌ లిక వసతుల అభివృద్ధి, అలా గే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి సమర్థ వంతంగా చేరేలా తీసుకోవా ల్సిన చర్యలపై మంత్రికి వివ రించారు.అదేవిధంగా జిల్లాలో చేపట్టవలసిన కీలక అభివృద్ధి పనులు, ప్రజల జీవన ప్రమా ణాలు మెరుగు పడేలా తీసుకోవాల్సిన నిర్ణయాలపై వినతి పత్రాన్ని మంత్రి కి అంద జేశారు.ఈ వినతిపత్రాన్ని మంత్రి గారు స్వీకరించి, జిల్లాకు సంబంధించిన అంశాలపై సాను కూలంగా స్పందిస్తూ, అవసర మైన మేరకు ప్రభుత్వం తరపు న తగిన చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.వారితో పాటు అల్లూరి సంజీవరెడ్డి ఉన్నారు.



## అంబేద్కర్ నగర్‌లో అయ్యప్ప సామూహిక పడిపూజ



**ఖానాపూర్ జనవరి 2 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్లో అయ్యప్ప స్వామి సామూహిక మహా పడిపూజ జరిగింది శుక్రవారం ఉదయం అంబేద్కర్ నగర్ గణేష్ మండపంలో తాజా మాజీ మున్సిపల్ విజయలక్ష్మి శంకర్ తో పాటు పలువురు అంబేద్కర్ నగర్ విదికి చెందిన భక్తులు పాల్గొనగా గురుస్వామి పిసర రామచందర్ స్వామి ఆధ్వర్యంలో పడిపూజ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం స్వామికి మెట్ల పూజ మహా అన్నదానం కార్యక్రమం సందర్భంగా భక్తిశ్రద్ధలతో అయ్యప్ప భజనలు చేసి అయ్యప్ప తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## బాధితుల కళ్లలో ఆనందం చూడడమే జాతీయ మానవ హక్కుల కమిటీ ప్రధాన ఉద్దేశం : రాథోడ్ రమేష్



**కెరమేరి జనవరి02,(ప్రజా జ్యోతి) :** కుంరం భీమ్ (ఆసిఫాబాద్) జిల్లా కెరమెరి మండలంకేంద్రంలోని సుల్తాన్‌గూడ గ్రామానికి చెందిన షేక్ ముస్తఫా కు చెందిన రెండు ఎద్దులు విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడిన ఘటనలో బాధితుడికి ప్రభుత్వం తరఫున న్యాయం జరిగేలా జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ చొరవ తీసుకున్నారు. ఈ ఘటనపై స్పందించిన రాథోడ్ రమేష్ స్వయంగా వరంగల్‌లోని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను కలిసి బాధితుడికి తక్షణమే నష్టపరిహారం మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన చొరవ ఫలితంగా ప్రభుత్వం తరఫున బాధితుడికి రూ.80,000 నష్టపరిహారం మంజూరు అయ్యింది.

శుక్రవారం నాడు ట్రాన్స్కో ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తం జాడే ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారులు బాధితుడికి నష్టపరిహార చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని అధికారులు ఆదుకున్నారు. బాధితుల కళ్లలో ఆనందం చూడడమే జాతీయ మానవ హక్కుల కమిటీ ప్రధాన ఉద్దేశమని రాథోడ్ రమేష్ పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి నష్టపరిహారం అందించిన జిల్లా విద్యుత్ శాఖ అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## పెంబి గిరిజన వాడలో మంచినీటి బోరుకు మరమ్మతులు



**ఖానాపూర్ పెంబి జనవరి 2 (ప్రజాజ్యోతి) :** పెంబి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన వాడలో గత అనేక సంవత్సరాలుగా పని చేయకుండా వృధాగా ఉన్న మంచినీటి బోరుబావి మరమ్మతులు సర్పంచ్ మల్లెపల్లి సత్యనారాయణ స్వామి శుక్రవారం సంబంధిత అధికారులతో చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోధురి రజిత భూమేష్ వార్డు సభ్యులు చాకలి పరమేష్ పాల్గొన్నారు తాగు నిటికి సౌకర్యం కల్పించిన సర్పంచ్ను వీధి ప్రజలు అభినందించారు.

## క్యాతనపల్లి ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల



**రామకృష్ణాపూర్, జనవరి 2 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా గురువారం విడుదలైంది. మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు ప్రకటించిన ఈ జాబితాలో పేర్లు లేని వారు, తప్పులు ఉన్న వారు ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించి చేర్పులు, సవరణలు చేయించుకోవాలని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ప్రతి ఓటరు తమ వివరాలు తప్పనిసరిగా సరిచూసుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్యే గారిని కలిసిన కెరమేరి మండల నూతన్ సర్పంచులు, నాయకులు



**కెరమేరి జనవరి 2, (ప్రజా జ్యోతి) :** కుంరం భీమ్ (ఆసిఫాబాద్) జిల్లా కెరమేరి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మీ గారిని కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు గారు గురువారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే గారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి సర్పంచులు, నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కెరమెరి సర్పంచ్ గారిని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, సాకడ సర్పంచ్ తుంరం లచ్చు, మెట్టపిప్రి సర్పంచ్ కుడ్మేత కొద్దు, మాజీ సర్పంచులు కుడ్మేత సోము, తొడసం జగన్నాథరావు, ఉప సర్పంచ్ మడవి తుకారాం, కెరమెరి మాజీ ఉప సర్పంచ్ నిషార్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు కంబాల వినేష్, పెందోర్ శ్రీనివాస్, కుర్సంగా దందు తదితరులు ఉన్నారు.

## వాంకిడిలో అభివృద్ధి బాటలో గ్రామపంచాయతీ అర్జుగూడ 9వ వార్డులో చెడిపోయిన బోర్‌వెల్‌కు మరమ్మత్తులు



**వాంకిడి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి) :** వాంకిడి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టంగా చెబుతున్న నూతన సర్పంచ్ చునర్కార్ సతీష్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అర్జుగూడ 9వ వార్డులో చెడిపోయిన బోర్‌వెల్‌కు మరమ్మత్తు పనులు చేపట్టారు. దీర్ఘకాలంగా పనిచేయని బోర్‌వెల్ కారణంగా ఆ ప్రాంత ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటుండగా, దీనిపై స్పందించిన గ్రామపంచాయతీ తక్షణమే చర్యలు తీసుకుంది. వార్డు మెంబర్ మండోకర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ మరమ్మత్తు పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే గ్రామపంచాయతీ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నూతన సర్పంచ్ చునర్కార్ సతీష్ మాట్లాడుతూ, ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పనిచేస్తామని, గ్రామంలో ఏ సమస్య వచ్చినా పంచాయతీ వెంటనే స్పందించే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తామని అన్నారు. అభివృద్ధి పనుల్లో రాజకీయాలకు తావులేకుండా అందరికీ సమాన న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొని సంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు కొనసాగుతుండటంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన సర్పంచ్ సతీష్‌ను సన్మానించిన జర్నలిస్టులు



**వాంకిడి, జనవరి 2 (ప్రజా జ్యోతి) :** వాంకిడి గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చునర్కర్ సతీష్ (సోను)తో పాటు గ్రామ వార్డు సభ్యులను గ్రామస్తులు, స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో వాంకిడి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టులు సునీల్, వెంకటేశ్వర్ రావు, పెరుగు జయంత్ కుమార్,శివశంకర్ దుర్గం రాకేష్, లను కూడా ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు నిరంతరం చేస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ చునర్కర్ సతీష్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని, గ్రామస్థాయి సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల కృషి ఎంతో విలువైనదని ఆయన అన్నారు. వాంకిడి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా సమన్వయంతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, విద్య, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ



**ఆసిఫాబాద్, టౌన్ జనవరి 2 ప్రజాజ్యోతి :** ఆసిఫాబాద్ మండలంలోని చోర్పల్లి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కమ్మరి పెంటయ్య, ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్ల నారాయణ హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ చిట్ల నారాయణ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. గ్రామీణ మహిళలు స్వయం సమృద్ధి సాధించే దిశగా ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఐకేపీ క్లస్టర్ కోఆర్డినేటర్ శంకర్, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు వెన్నెల, వార్డు సభ్యులు ఆశన్న, రాజుర్కర్ అనిత, మిట్ట అనిత, అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ, రాజు బాయి, ఐకేపీ వీవోసీ ఎ.ప్రమోద్, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

## స్లేట్ ఎక్స్లెన్స్ పాఠశాలలో పరివర్తన్ నాయకత్వ రూపాంతర శిక్షణ కార్యక్రమం





**జన్నారం, జనవరి 2 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ ఎక్స్లెన్స్ పాఠశాలలో స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పరివర్తన్- నాయకత్వ రూపాంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వికసిద్ భారత సాధనకు తమ వంతు సహకారంగా స్కూల్ ఎంపవర్మెంట్ అండ్ అడ్వాన్స్‌మెంట్ నెట్వర్క్ వ్యవస్థాపకులు మరియు స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కరోజు ఈ నాయకత్వ శిక్షణ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం, సృజనాత్మకత, సామర్థ్యం మరియు విలువలతో కూడిన యువతను తీర్చిదిద్దాలనే భారతదేశ జాతీయ విజన్ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా పాఠశాల నాయకత్వాన్ని సమన్వయం చేయాలనే ఉద్దేశంతో రూపకల్పన చేయబడింది. ఇలాంటి యువత, విజనరీ పాఠశాల నాయకుల చేతులలోనే రూపుదిద్దుకుంటారని స్పష్టంగా తెలియజేస్తూ, కోర్ ఐడియాలజీ మరియు స్పష్టమైన దూరదృష్టి ఆధారంగా శాశ్వతమైన విద్యాసంస్థలను నిర్మించడంపై ఈ సదస్సు ప్రధానంగా దృష్టి సారించింది.తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన సుమారు 30 మంది పాఠశాల కరస్పాండెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, కొత్త సంవత్సరాన్ని కొత్త ఆలోచనలు, స్పష్టమైన దిశ, మరియు ఆత్మపరిశీలన ద్వారా ఏర్పడిన వ్యక్తిగత సంకల్పాలతో ప్రారంభించారు. భైంసా, నిర్మల్ జిల్లా వేదం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డా.సత్యపు శ్రీనివాస్ రెడ్డి గారు ఈ కార్యక్రమానికి సహ-సదస్సు నిర్వాహకుడిగా వ్యవహరించి, దైనందిన నాయకత్వ క్రమశిక్షణలపై ప్రభావవంతమైన శిక్షణ అందించారు. దృష్టిని రోజువారీ కార్యాచరణగా ఎలా మారుస్తారనే అంశాన్ని ఆయన స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చిన స్లేట్ ఎక్సలెన్స్ స్కూల్, జన్నారం విజనరీ పాఠశాలల నూతన నెట్‌వర్క్‌కు ఆరంభ వేదికగా నిలిచి, దేశ నిర్మాణంలో విద్య పాత్రను మరింత బలపరిచే కేంద్రంగా అవతరించింది.పరివర్తన్ కార్యక్రమం, కేవలం కొత్త సంవత్సర ఆరంభాన్ని మాత్రమే కాకుండా, వికసిత్ భారత్ సాధనలో భాగస్వాములైన పాఠశాల నాయకుల సమిష్టి నాయకత్వ ప్రయాణానికి శ్రీకారంగా నిలిచింది.

## మున్సిపాలిటీ ముసాయిదా ఓటరు జాబితా విడుదల



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 02 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో 20 వార్డులకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాను మున్సిపల్ కమిషనర్ గజానంద్ విడుదల చేశారు. ఈ ముసాయిదా ఓటరు జాబితాను ప్రజల పరిశీలన కోసం మున్సిపల్ కార్యాలయం, ఆర్‌డీఓ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాల నోటీస్ బోర్డులపై ఉంచినట్లు ఆయన తెలిపారు. మొత్తం 20 వార్డుల పరిధిలో 13,905 మంది ఓటర్లు ఉన్నారని కమిషనర్ వివరించారు. వీరిలో పురుషులు 6,812 మంది, మహిళలు 7,092 మంది, ఇతరులు 2 మంది ఉన్నారని పేర్కొన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఆధారాలతో లిఖితపూర్వకంగా మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని ప్రజలను మున్సిపల్ కమిషనర్ గజానంద్ కోరారు.

## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి ఎమ్మెల్యే

వనపర్తి ప్రతినిధి, జనవరి 2 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం హైదరాబాదులో కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందరరేగా వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి సానుకూల స్పందనకు ఎమ్మెల్యే మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమ మైనింగ్ ను అరికట్టే విధంగా చర్యలు

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్**

వనపర్తి ప్రతినిధి, జనవరి 2 (ప్రజా జ్యోతి): జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో అక్రమ మైనింగ్ అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టేందుకు కావాల్సిన అన్ని చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ సూచన మేరకు జిల్లాలో



అక్రమ మైనింగ్ ను సీసీ కెమెరాల ద్వారా అరికట్టేందుకు కీలకమైన మార్గాలను గుర్తించాలని పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖ అధికారులకు సూచించారు. సంబంధిత కీలకమైన పాయింట్లను ప్రభుత్వానికి నివేదించిన తర్వాత ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ మైనింగ్ పై పర్యవేక్షణ కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి పోలీస్, ఇరిగేషన్, రవాణా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని అక్రమ మైనింగ్ రవాణాను అరికట్టేందుకు సీసీ కెమెరాల అమర్చుటకు కీలకమైన ప్రాంతాలను గుర్తించి మైనింగ్ శాఖకు నివేదించాలని సూచించారు. సమావేశంలో మైనింగ్ శాఖ ఏడి గోవిందరాజులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సిఐ కృషDయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీకి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన టిడబ్ల్యూ జే ఎఫ్ కమిటీ సభ్యులు

గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 02: జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పి టి.శ్రీనివా సరావు ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టి. డబ్ల్యూ.జే.ఎఫ్ నూతన కమిటీ వారు అక్రిడేషన్ కమిటీ మెంబర్ కాశపోగు జాన్,జిల్లా అధ్యక్షుడు జి.



వెంకటేశ్వర్లు,కార్యదర్శి డి.వెంకటాన్న, ఉపాధ్యక్షులు ఎం.రాముడు,జాతీయ కౌన్సిల్ నెంబర్ రాఘవ గౌడ్,ఈ సి మెంబర్లు శివ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పెషల్ పోలీస్ నుండి ఏఆర్కు కన్వర్షన్ పొందిన కానిస్టేబుల్స్‌కు ఘన వీడ్కోలు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 02: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం 10వ బెటాలియన్ 2013 బ్యాచ్‌కు చెందిన 9 మంది తెలంగాణ స్పెషల్ పోలీస్ టీజీఎస్పి కానిస్టేబుల్స్ పది సంవత్సరాల సర్వీసు విజయవంతంగా పూర్తి చేసుకుని కన్వర్షన్ ప్రక్రియలో భాగంగా జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఏఆర్ కు వెళ్ళుచున్న సందర్భంగా శుక్రవారం రోజున బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు వారిని సన్మానించి సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కమాండెంట్ జయరాజు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ..తెలంగాణ స్పెషల్ పోలీస్



విభాగంలో విధులు నిర్వహించిన సమయంలో వారు చూపిన క్రమశిక్షణ అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు ఏఆర్‌లో కూడా అదే బాధ్యతతో విధులు నిర్వర్తిస్తూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు అంతేకాకుండా కుటుంబ సభ్యులు పిల్లలతో సుఖసంతోషాలుగా జీవిస్తూ ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి వృత్తిపరంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పాణి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధర్మారావు, నరసింహారాజు,శ్రీనివాసులు,ఆర్పి సింగ్,రాజేశం అధికారులు,సిబ్బంది పాల్గొని,కన్వర్షన్‌పై వెళ్లిన కానిస్టేబుల్స్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయం

**- బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్**

వనపర్తి ప్రతినిధి, జనవరి 2 (ప్రజా జ్యోతి): వనపర్తి మున్సిపాలిటీలో ఈసారి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని బీజేపీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వనపర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ తరఫున పోటీ చేయదలచిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా, మండల స్థాయి నాయకులు సమావేశంలో పాల్గొని అభ్యర్థులకు పార్టీ విధానాలు, అభివృద్ధి లక్ష్యాలు, ప్రజల కోసం బీజేపీ చేపడుతున్న కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ప్రజల మద్దతుతో అభివృద్ధి, పారదర్శక పాలన అందించడమే బీజేపీ ప్రధాన లక్ష్యమని నేతలు పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలో బీజేపీకి అనుకూల వాతావరణం నెలకొందని, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి, ఉపాధ్యక్షులు



ఏ.సీతారాములు, జ్యోతి రమణ, సుమిత్రమ్మ, మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, దాసరాజు, జ్ఞానేశ్వర్, మోహన్, మండ్ల రఘు, జిల్లా నాయకులు గోర్ల బాబురావు, కుమారస్వామి, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుగూరు రాములు, రాము నాయుడు, పీఎం, రాయన్న సాగర్, గట్టు, అలివేలమ్మ, విజయసాగర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు దంతోజు, సుగురు శీను, ఉండే కోటి అంజి, కూన శ్రీకాంత్, గగనం శివ, అశ్విని పవన్, రాజు నాయుడు, నలవతుల రవికుమార్, చిన్న, ఉండే కోటి, డబ్బా, చాణక్య తదితరులు పాల్గొన్నారు.

## రోవర్స్ పరికరాలపై పకడ్బందీ శిక్షణ అవసరం

**- భూ కొలతల్లో అత్యంత ఖచ్చితత్వం కోసం రోవర్స్ యంత్రాల శిక్షణ**
**- వనపర్తిలో రోవర్స్ సర్వే శిక్షణకు శ్రీకారం**
**- అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్**

వనపర్తి ప్రతినిధి, జనవరి 2 (ప్రజా జ్యోతి): భూ కొలతలు అత్యంత ఖచ్చితత్వంతో కొలిచే రోవర్స్ పరికర పనితీరు పై పకడ్బందీగా శిక్షణ పొందాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్ అన్నారు. తెలంగాణ సి.డి.ఎల్.ఎ నిర్దేశించిన మేరకు భూ భారతి చట్టం ప్రకారం భూదార్ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని 15 మండలాల్లోని 70 గ్రామాల్లో ఎంజైమెంట్ సర్వే నిర్వహించేందుకు రోవర్స్ యంత్రాలను పంపడం జరిగింది. జనవరి 1, 2వ తేదీల్లో రెండు రోజుల పాటు జిల్లాలోని 10 మంది సర్వేయర్లను పోలీస్ పరేడ్ మైదానంలో



చంద్రకాంత్ ట్రైనర్ శిక్షణ ఇవ్వగా శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రివర్స్ యంత్రాన్ని ఉపయోగించి భూ కొలతలు ఏవిధంగా చేయాలి ఎలాంటి ప్రామాణికలు తీసుకోవాలనే అంశాలను బాగా నేర్చుకోవాలని ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాకు (3) రోవర్స్ యంత్రాలు రావడం జరిగిందని అత్యంత ఖచ్చితరవంతో కొలిచే రోవర్స్ యంత్రాలను ఎలా ఉపయోగించాలో తరువాత కాలంలో లైసెన్స్ పొందిన సర్వేయర్లకు సైతం శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. భూభారతి కింద వనపర్తి జిల్లాలోని 70 గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఎంజైమెంట్ సర్వే చేసి భూదార్ నెంబరు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఏ.డి.సర్వే ల్యాండ్ పి. శ్రీనివాస్, ఎస్.డి.యం శిల్ప, సర్వేయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి–సంక్షేమం లక్ష్యంగా కలసికట్టుగా కృషి చేయాలి : కలెక్టర్ విజయేందర్ బోయి

**- కలెక్టరేట్‌లో నూతన సంవత్సరం వేడుకలు౦ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసిన జిల్లా కలెక్టర్**

మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో 2026 సంవత్సరంలో మహబూబ్‌నగర్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపే దిశగా అన్ని శాఖల అధికారులు కలసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకల్లో కట్ చేసి నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందరరేగా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కలెక్టర్‌కు పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.





కలెక్టర్ విజయేందర్ బోయి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఏఓ సువరD రాజ్, పర్యవేక్షకులు, తహశీల్దార్లు, టీఎన్జీవోస్ నాయకులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమక్షంలో కేక్ టవల్స్, బెడ్ షీట్స్, బ్లాంకెట్స్, బుక్స్, పెన్నులు, వాటర్ బాటిల్స్‌ను అందజేస్తూ తమ అభినందనలు వ్యక్తం చేశారు. నూతన సంవత్సరంలో ఉద్యోగులందరూ కొత్త ఉత్సాహంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశిస్తున్నట్టు కలెక్టర్ విజయేందర్ బోయి పేర్కొన్నారు. అనంతరం వివిధ యూనియన్ల క్యాలెండర్లు, డైరీలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొని పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఫ్రైడే -డ్రైడే కార్యక్రమం

చిన్నంబావి జనవరి 2 (ప్రజాజ్యోతి) చిన్నంబావి : మండలం లోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం ఉదయం ఫ్రైడే -డ్రైడే కార్యక్రమంలో ఇందుకు సంబందించిన పరిశుభ్రతకు సంబందించిన పనులన్నీ వర్కర్స్ పూర్తి చేయగానే ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి విద్యార్థులతో సమావేశమై ఈనెల 10 నుంచి సుమారు వారం రోజుల పాటు ప్రభుత్వ స్కూళ్ళకి,హాస్టల్ లకి సంక్రాంతి సెలవులు ఉంటాయి.వార్షిక పరీక్షలు దగ్గరకొస్తున్నాయి.కాబట్టి,అన్ని తరగతుల విద్యార్థులు,మరీ ముఖ్యంగా పదవతరగతి విద్యార్థులు సమయం వృధా చేయకుండా,ఇంటివద్దే శ్రద్ధగా చదువుకుని మంచి మార్కులతో మెరిట్ సాధించాలి.ఒక్కసారి మీ తల్లితండ్రులను,బంధువులను గుర్తుకు తెచ్చుకోండి.వాళ్ళు ఆనాడు చదవక,ఈనాడు కూలీ,నాలి.చేసుకుంటూ,ఎండనక,వాననక అనేక కష్టాలు పడుతూ,మిమ్మల్ని చదివిస్తున్నారు.మీరు అలా కాకూడదు.వాళ్ళు పడుతున్న కష్టాన్ని,నష్టాన్ని గమనించి చక్కగా చదివి,మంచి ఉద్యోగం సంపాదించి ఉన్నత శిఖరాలను అధిరోహించి పది మందికి ఆదర్శం కావాలి.మీ ఇంటిల్లిపాది జీవితాంతం



సుఖంగా జీవించాలి.మీరు హాస్టల్లో ఉన్నంతవరకు చెట్లను కాపాడండి.అవి మీకే కాకుండా,రేపటి తరానికి వెలుగునిస్తాయి.ప్రతి ఒక్కరు నాకేం అనుకోకుండా,అందరూ చేయి,చేయి కలపి అభివృద్ధి సాధనలో ముందడుగు వేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు,విద్యార్థులు,వర్కర్ నరేష్ పాల్గొన్నారు.

## పాఠశాలల మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలి.

సదాశివపేట జనవరి 2 ప్రజాజ్యోతి :- పాఠశాలలో విద్యార్థులు ఉపయోగించే మరుగుదొడ్ల శుభ్రతను పరీక్షించే బాధ్యత ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ యొక్క ఏ ఏ పి సి చైర్మన్ మరియు గ్రామం యొక్క సెక్రటరీ పర్యవేక్షణలో మరుగుదొడ్లు ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. పాఠశాల పరిసరాలను తరగతి గదులను, ఆ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ తో మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని,పాఠశాల పని వేళలో స్కావెంజర్ పాఠశాలలోనే ఉండాలని. మండల విద్యాధికారి యన్ శంకర్ తెలియజేయడం జరిగింది. పర్యవేక్షణలో భాగంగా ఈరోజు ప్రాథమిక పాఠశాల ఆత్మకూర్, ప్రాథమిక పాఠశాల ఆత్మకూరు ఎస్సీ కాలనీ విద్యార్థుల విద్యా బోధన సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది. మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులను ఎఫ్ ఎల్ ఎస్ 2026 ఎగ్జామ్కు సన్నిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు



రాలు నాగరాణి మరియు సుమాలిని , సి అర్ పి మల్లేశం పాల్గొన్నారు....

## నిర్వాసితుల పునరావాసంపై వేగవంతమైన చర్యలు

**- ప్లాట్ కేటాయింపుల స్థితిని పరిశీలించిన అదనపు కలెక్టర్**
**- వల్లూరు గ్రామాల్లో లబ్ధిదారుల కోసం ఏర్పాటు చేసిన ప్లాట్ ప్రాంతాల పరిశీలన**

మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్వాసితులైన ఉదండాపూర్ మరియు వల్లూరు గ్రామాల ప్రజలకు కేటాయించనున్న ప్లాట్‌ల ప్రాంతాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ శుక్రవారం ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.





పునరావాసానికి అర్హులైన లబ్ధిదారులకు యథాశీఘ్రం ప్లాట్‌లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. పరిశీలన సందరరేగా ప్లాట్‌ల లేఅవుట్, మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై వివరాలు తెలుసుకుని, లోపాలున్న చోట్ల వెంటనే సవరణలు చేయాలని సూచించారు. పునరావాస ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు స్థానికులు పూర్తి స్థాయిలో సహకరించాలని మధుసూదన్ నాయక్ కోరారు. లబ్ధిదారులకు ఆలస్యం లేకుండా ప్లాట్ పత్రాలు అందేలా కార్యాచరణను వేగవంతం చేయాలని అధికారులు కట్టుబడి పనిచేయాలని ఆయన సూచించారు.

## విద్యార్థుల్లో భూసార అవగాహన – పాఠశాల స్థాయిలో మట్టి నమూనా సేకరణపై ప్రాక్టికల్ శిక్షణ

మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జడ్చర్ల మండలం చిట్ట బోయినపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం "స్కూల్ సాయిల్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ"లో భాగంగా 7, 8, 9వ తరగతుల 50 మంది విద్యార్థులకు మట్టి ప్రాముఖ్యత, మట్టి నమూనాల సేకరణ విధానం, మట్టిలో ప్రధాన పోషకాలు మరియు సూక్ష్మ పోషకాల లభ్యతపై అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి ఒక రైతును ఎంచుకుని, వారి పొలాల్లో మట్టి నమూనాలను సరైన విధంగా ఎలా సేకరించాలి అనే అంశంపై మార్గదర్శకత్వం





అందించారు. విచక్షణరహితంగా ఎరువులు వినియోగిస్తే నేల, నీరు, వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు సాగు వ్యయాలు అధికమవుతాయని అధికారులు విద్యార్థులకు వివరించారు. తదనంతరం క్షేత్రస్థాయిలో మట్టి నమూనా సేకరణపై డెమో నిర్వహించి, విద్యార్థులకు ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బీ. వెంకటేశ్, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి గోపీనాథ్, భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి రేవతి, రాజపూర్ వ్యవసాయ అధికారి ప్రదీప్ కుమార్, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నవనీత, పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి , నోడల్ అధికారి ఆయుషా తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత, విద్యా ప్రమాణాలపై దృష్టి

- పాఠశాలలలో తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్
- రాంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొనపాలమూరు బాలికల ఉన్నత పాఠశాల సందర్శన

మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రాంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు కొనపా లమూరు బాలికల ఉన్నత పాఠశాలలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా



ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.పాఠశాలల్లో జరుగుతున్న విద్యా కార్యక్రమాలపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులు, విద్యార్థినులతో మాట్లాడిన మధుసూదన్ నాయక్, పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని, సమయపాలన పాటించాలని సూచించారు. సందేహాలు ఉన్నప్పుడల్లా ఉపాధ్యాయులను సంప్రదించి స్పష్టత సాధించాలని, పరీక్షలకు భయపడకుండా ధైర్యంగా సిద్ధం కావాలని వారికి ప్రేరణనిచ్చారు.విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డికి వినతి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 02,(ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ సెక్రటేరియట్‌లో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలో 66 డివిజన్లను జనాభా, విస్తీర్ణం ఆధారంగా పెంచాలని, కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణానికి భూ కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎంకు వినతి పత్రం అందజేశారు. అలాగే భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధి, మాడ వీధుల నిర్మాణంపై వివరించారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## అయ్యప్ప ఆలయంలో 14వ వార్షికోత్సవం

- మహా పడిపూజకు తరలివచ్చిన భక్తులు.. • 'స్వామియే శరణమయ్యప్ప' నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం





**పరకాల, జనవరి 02,(ప్రజా జ్యోతి) :** పరకాల పట్టణంలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయంలో 14వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని పూలు, దీపాలతో శోభాయమానంగా అలంకరించగా భక్తిశ్రద్ధలతో కూడిన పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ గురుస్వామి మాణిక్యం బాపురావు స్వామి ఆధ్వర్యంలో అర్చకులు కొలనుపాక అఖిల్ శర్మ మహా పడిపూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం నుంచి కొనసాగిన పూజా కార్యక్రమాల్లో అయ్యప్ప స్వాములు నియమనిష్ఠలతో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహా పడిపూజకు పరకాల పట్టణంతో పాటు శాయంపేట, ఆత్మకూరు, నడికూడ తదితర మండలాల నుంచి అయ్యప్ప స్వాములు, భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామియే శరణమయ్యప్ప అనే శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగి భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది. పూజ అనంతరం అయ్యప్ప స్వాములు, భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపకులు ముఖ్యఅతిథిగా డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# మేడారం జాతర-2026ను విజయవంతం చేయాలి

– మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలి – ట్రాఫిక్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలి – మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి







**ఏటూర్ నాగారం జనవరి 2 ప్రజాజ్యోతి :** వచ్చే మేడారం జాతర 2026 ను సమర్థవంతంగా నిర్వహించాలని మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ అధికారుల సమీక్ష సమావేశం సందర్భంగా అధికారులను ఆదేశించారు. మొదటగా మేడారం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి ఆరా తీసి, త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. తదనంతరం ఏర్పాటుచేసిన అధికారుల సమీక్ష సమావేశంలో ఐజి మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతరకు లక్షలాది ప్రజలు తరలివస్తారని, దానికనుగుణంగా పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంతో దూరం నుండి భక్తులు వస్తారని వారికి దర్శనం సాఫీగా జరిగేలా తగిన బందోబస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత జాతరలో పనిచేసిన అనుభవం ఉన్న అధికారులు ఆయా జోన్ లలో, సెక్టార్ లలో తిరిగి పని చేయాలని సూచించారు. జాతరకు ఎంత సిబ్బంది అవసరమైతే అంత మందిని తీసుకోవాలని, ప్రజల కోసం కలిపి ఏర్పాటు చేసే బందోబస్తుకు వెనకాడొద్దని అధికారులను ఆదేశించారు. మేడారం జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచన చేశారు. ఎట్టి పరిస్థితులను ట్రాఫిక్ జామ్ కాకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చి వెళ్లే వాహనాల దారి మళ్లింపు విషయమై ముందస్తు ప్రణాళికలు రచించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో రామగుండం సిపి అంబర్ కిషోర్ఝా ఐపిఎస్, వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్, కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఐపిఎస్, మహబూబాబాద్ ఎస్పీ డాక్టర్ శబరిష్ పి ఐపిఎస్, భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్ ఐపిఎస్, రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ గీతే బాబాసాహెబ్ ఐపిఎస్, అడిషనల్ ఎస్పీలు, ఏఎస్పీలు, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొదెం వీరయ్య జన్మదిన వేడుకలు







**వెంకటాపురం జనవరి 2 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, యువ నాయకులు బాలసాని వేణు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పొదెం వీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మన్యం వీరుడు పార్టీలోని ప్రతి ఒక్కరిని తన కుటుంబ సభ్యులుగా భావించే పొదెం వీరయ్య కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకుడని అన్నారు. ప్రజల సమస్యలపై నిత్యం పోరాటం చేసే నేత, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేసే ప్రజా నాయకుడు, ప్రలోభాలకు లొంగని మహానేత, తనను నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు నిరంతరం అండగా నిలిచే గొప్ప మనసున్న వ్యక్తి అని కొనియా డారు. ఈ కార్యక్రమంలో బీసీ మర్రిగూడెం సర్పంచ్ సూరిటీ రాజేశ్వరి, సీనియర్ నాయకులు కాల్వ సుందర్రావు, మద్దుకూరి ప్రసాద్, వేల్పూరి సత్యనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షులు జల్లిగంపల కళాధరరావు, మాజీ ఎంపీటీసీ గార్లపాటి రవి, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు సాధన పల్లి శ్రీను, గాందెర్ల నాగేశ్వరరావు, రామకృష్ణ, అన్వర్, యాసం శ్రీను, కొడారి సత్యం, భాస్కర్, బాబురావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలో సాదా బైనామా వెంటనే అమలు చేయాలి



### ఆర్‌డిఓకు వినతి పత్రం
### డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట జనవరి 2 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా అప్లికేషన్లను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం తరపున వరంగల్ రోడ్డు సర్కిల్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించి ఆర్ డి ఓ ఆఫీసులో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాలు చుట్టూ చెప్పులు అరిగినట్టు తిరుగుతున్న రైతుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడంలేదని అందులో ముఖ్యమైనది ఈ సాధ బైనామా అని అన్నారు, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2014 కంటేజ ముందు సాదా కాగితాల ద్వారా స్టాంప్ కాగితాల కొనబడిన భూములను పట్టా కల్పిస్తామని

2020-2021 సంవత్సరంలో ధరణి పోర్టల్ అని పెట్టి ఆ పోర్టల్ ద్వారా మీ సేవలో సాదా బైనామా అప్లికేషన్ తీసుకోవడం జరిగింది, దీనివల్ల రైతులకు ఎటువంటి పట్టాలు కాలేదు ఎలాంటి మేలు జరగలేదని అన్నారు, ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో తొక్కుతానని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను తీసుకొచ్చి రైతుల అన్ని భూ సమస్యలను పరిష్కరిస్తామని ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా కూడా ఎటువంటి పరిష్కారం చూపకపోవడం సిగ్గుచేటని అన్నారు, ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గంలో సుమారు 27,000 వేల సాదా బైనమా అప్లికేషన్లు ఉండగా వాటిలో చాలా శాతం అప్లికేషన్లను తిరస్కరిస్తున్నారని (రిజెక్ట్ చేస్తున్నారని), మరీ ముఖ్యంగా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో విలీనమైన సర్వాపురం, ద్వారక పేట, పసునూరు రెవెన్యూ గ్రామాలలో కొత్తగా మున్సిపాలిటీలో విలువైనటువంటి మగ్దుంపురం, రాజ పల్లె, రాములు నాయక్ తండ, మాదన్నపేట, నాగుర్లపల్లి, పర్ష నాయక్ తండ, మహేశ్వరం, ముత్తోజీపేట గ్రామాలకి చెందిన కొన్నివేల మంది రైతులు సాదా బైనామా సమస్యతో ఎమ్మార్వో, ఆర్ డి ఓ ఆఫీసులో చుట్టూ తిరుగుతున్నారని కావున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా ఆర్‌డిఓ ఆఫీస్‌లో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఇప్పటికైనా నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల ముందే సాదా బైనామా సమస్యను పరిష్కరించి కాంగ్రెస్ ప్రభుత్వం



ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 2023 పోటీ చేసిన అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కూనమళ్ళ పృధ్విరాజ్, కుంభం కోమల్ రెడ్డి, శీలం సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్ల రామ్ చందర్, గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ గారు, నర్సంపేట పట్టణ కమిటీ నాయకులు, వివిధ మోర్చాలా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్‌ను పరిశీలించిన సర్పంచ్

**టేకుమట్ల జనవరి 02 ప్రజాజ్యోతి :** టేకుమట్ల మండలంలోని ఆరెపల్లి గ్రామం లో అంగన్వాడి సెంటర్ ను పర్శిలించిన సర్పంచ్ కుర్రే మల్లయ్య యాదవ్. అంగన్వాడి సెంటర్ లో బాల,బాలికలకు, గర్భిణీ స్త్రీలకు పుష్టికరమైన ఆహారం మరియు పౌష్టికాహారం సర్పంచ్ చేతుల మీదుగాఅందజేశారు. అనంతరం అంగన్వాడి టీచర్ సండేసారీ రమ్య, యుపిఎస్ స్కూల్ టీచర్స్ రాజు, రాధిక సర్పంచ్ మల్లయ్య కు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నిమ్మల బిక్షపతి, ఉప సర్పంచ్ గురిజాల మలహల్ రావు, వార్డు మెంబర్స్ కొడారి మహేందర్, గోపు కవిత, అంగన్వాడి ఆయా దూడం రజిత, దూడం రాజయ్య, భాషవేన కుమార్, గువ్వాడి శివ తదితరులు పాల్గొన్నారు.



## రాయపర్తి సర్పంచ్‌ను సన్మానించిన క్రైస్తవ సోదరులు



**రాయపర్తి జనవరి 1 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రము లోని సియోల్ ప్రార్థన మందిరంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర భిక్షపతి ని సన్మానించి క్యాలెండర్ ను ఆవిష్కరించిన క్రైస్తవ సోదరులు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడానికి ఎల్లవేళలా తాను ముందుండి పూర్తి చేస్తానని అన్నారు. ఎన్నుకున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జీవాలలో వ్యాధి నివారణకు ఉచిత నట్టల మందులను వేయించాలి

మోరిపిరాల సర్పంచ్ నాగరాజు



**రాయ పర్తి జనవరి 02 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం, మురిపిరాల గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గొల్ల కురుమలకు మరియు వారి యొక్క జీవనోపాధి అయిన జీవాలపై వారి యొక్క కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా నట్టల నివారణ మందులు శుక్రవారం ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది.. ఇట్టి కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు వెంకటయ్య, మరియు, గణేష్‌తో పాటు గ్రామ సర్పంచ్ పెదగోని నాగరాజు గౌడ్, మరియు ఉప సర్పంచ్ కుక్కల మహేందర్, అదేవిధంగా గొల్ల కురుమల పెద్దలు అయినా వేల్పుల శ్రీనివాస్, నాలీ కుమార్, బొమ్మరబోయిన మహేష్, ఏనుగు ఐలయ్య, ఏనుగు యాదయ్య, బొమ్మరబోయిన సోమయ్య, జోగు బుచ్చం, బుర్రి మల్లేశం, నాలీ వెంకన్న, వేల్పుల జంపయ్య, మరియు కులస్తులు అందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారూ.

## సోమల నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఎస్ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి జనవరి 2 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో గల బోజియానాయక్ తండాలో ఇటీవల అనారోగ్యంతో బట్టు సోమ్లా నాయక్ మరణించగా శుక్రవారం బోగెల్లి సంపత్ రావు (చైర్మన్) (బి ఎస్ ఆర్) ఫౌండేషన్) ఆధ్వర్యంలో 25 కేజీ ల బియ్యం 5 కేజీల ఆయిల్ క్యాన్నీ బాధిత కుటుంబానికి అందించిన ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు బోగెల్లి సంపత్ రావు కొలన్ పల్లి మాజీ ప్యాక్స్ చైర్మన్ కరీముల్ల సోమేశ్వర్ రావబి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రాయపర్తి మండల గౌడ సంఘం అధ్యక్షుడు పులి సోమయ్య గౌడ్, పూస వెంకటేశం, పెండ్లి సంపత్, బషీర్, హుస్సేన్ ఉడుత గట్టుమల్లు బట్టు చందర్ తదితరులు పాల్గొన్నారు.

## గారే సహేంద్ర బిక్షపతిని సన్మానించిన మస్జిద్ ఏ నూర్ కమిటీ సభ్యులు



**రాయపర్తి జనవరి 2 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని మసీద్-ఏ-నూర్ సదర్ సాహెబ్ మహ్మద్ హుస్సేన్ మరియు కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ గారె సహెంద్ర భిక్షపతి ని మరియు 10వ వార్డు సభ్యులు మహ్మద్ ఫెరోజ్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మసీద్ ఇమాం సాహెబ్ మహమ్మద్ ఇర్ఫాన్ ఆలం మౌజాన్ మహమ్మద్ చాంద్ పాషా కమిటీ సభ్యులు మహమ్మద్ రజాక్, అబ్దుల్ రహీం, షకీల్ మోయిన్ పాషా, అక్బర్, భాషమియా, ఖాసిం, అజ్మత్, మహమూద్, గౌస్, అఫ్రోజ్ ఖాన్, యాసీన్, సత్తార్ నూరుద్దీ ను ఖాజా షబ్బీర్, అగ్గర్ తదితరులు పాల్గొన్నారు.


## మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

– ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ గారె సహేంద్ర భిక్షపతి



**రాయపర్తి జనవరి 2 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా మండలంలోని రాయపర్తి మేజర్ గ్రామ పంచాయతీ లో శుక్రవారం రాయపర్తి మహిళ స్వయం సహాయక సంఘాల మహిళలకు తెలంగాణ ప్రభుత్వము ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణీ చేసినమేజర్ రాయపర్తి సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పాలన బలహీన వర్గాలకు సువర్ణ అధ్యాయమని, ఆమె పరిపాలన ఒక మోడల్ అని కొనియాడారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితో ఆడ బిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలనే ఉద్దేశంతోనే ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరియు మహిళామణులు, మహిళా సంఘాల సభ్యులు, సిఏలు మరియు గ్రామ సెక్రటరీ, బిల్ కలెక్టరు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**చిట్యాల(ప్రజా జ్యోతి)జనవరి 2 :** మండలకేంద్రంలోని "పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ" అధ్యక్షులు ఈగ కోటేశ్వర్ ఆధ్వర్యంలో సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు, పద్మశాలి మండలాధ్యక్షుడు కట్కూరి నరేందర్ ముఖ్య అతిధులుగా హాజరై క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీల ఐక్యత, సంఘ బలోపేతం, సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులను సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డ్ సభ్యుడు తౌటం నవీన్, సంఘం ప్రధానకార్యదర్శి చింతకింది శ్రీనివాసు, కోశాధికారి సామల రాజేందర్, కొక్కుల రాములు, సామల రమేష్, నాగుల రమేష్, చింతకింది దశరథం, కొండబత్తుల రాజేందర్, సామల ధనుంజయ, చిప్ప విశ్వనాథం, లకుమ్ చంద్రమౌళి, చింతకింది సుధాకర్, అంకం సదానందం, ఈగ మార్కండేయ తదితరులు పాల్గొన్నారు..

# చిన్నం రాములు కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

ఆలేరు జనవరి 2 ( ప్రజా జ్యోతి ):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన చిన్నం రాములు కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి



శుక్రవారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచ్ శంకరయ్య, ఉప సర్పంచ్ గాజుల దశరథ, మండల అధ్యక్షురాలు దీప, వార్డ్ మెంబర్లు అచ్చిన బిక్షపతి, అరుణ, మస్తాన్ ,అంజయ్య, శ్రీహరి ,కృష్ణయ్య, సుధాకర్ ,కర్ణాకర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు .

# మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

ఆలేరు జనవరి 2 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని తెరాల గ్రామపంచాయతీ వద్ద



గ్రామ సర్పంచ్ మంత్రి లతా స్వామి శుక్రవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించి మహిళలకు ఇందిరమ్మ చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమేష్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఆశా కార్యకర్తలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్డిఓ నాగిరెడ్డికి పుష్పగుచ్చం అందజేత

ఆలేరు జనవరి 2 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా డి ఆర్ డి ఓ నాగిరెడ్డి నీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు




మండల ఏపీఓ అరుణకుమారి శుక్రవారం వారి ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్చం అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఏపిఓ ఇమానీలు వివిధ మండలాల ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో మెయిన్ రోడ్డుకు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి,జనవరి 2, (ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు



ఉన్న మెయిన్ రోడ్డు కు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేసి విలేకరులతో మాట్లాడుతూ.. మెయిన్ రోడ్డు అధ్వానంగా ఉందని అధికారులు మరమ్మతులో భాగంగా తవ్వి కంకర బోసి చేతులు దులుపుకున్నారని అన్నారు.దీంతో రోడ్డు మీద వెళ్తున్న పాదాచారులకు వాహనదారులకు దుమ్ము దూళి విపరీతంగా రావడంతో ఇరుపక్కల ఇళ్లలో షాపులలో నివసించేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ లా నిర్లక్ష్యంతో రోడ్డు పనులు అసంపూర్తిగా వదిలేయడంతో దుమ్ము దులితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నిసార్లు ప్రజానాయకులు తెలిపిన నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవ తీసుకొని ప్రధాన రహదారి మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, రావులపల్లి సర్పంచ్ చింతకుంట్ల మనోజ్, నాయకులు చింతకుంట్ల సురేష్. గోపగాని రమేష్, గోపగాని వెంకన్న,రాజేష్. విజయ్. తదితరుమహిళలు పాల్గొన్నారు.

# పాఠశాల కీర్తికి విద్యార్థులే పునాది

★ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య

గరిడేపల్లి,జనవరి 02(ప్రజా జ్యోతి):
పాఠశాల కీర్తి విద్యార్థుల ప్రగతిపైనే ఆధారపడి ఉంటుందని సర్పంచ్ మేకపోతుల




వెంకటమ్మ చంద్రయ్య అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదవడం ద్వారా విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు.ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరారు తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే మంత్రి ఉత్తమ్ కుమార్ సహకారంతో పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.విద్యార్థులకు మిఠాయి అందించారు.అనంతరం ఎంఈఓ చత్రు నాయక్ వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి

## అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, కే సంపత్ గౌడ్, బి,నవిత

తుంగతుర్తి, జనవరి 2, (ప్రజా జ్యోతి):
వాహనదారులు పాదచారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూర్యాపేట జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె. సంపత్ గౌడ్, బి,నవిత లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆయా పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కలిగించి వారిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు జనవరి 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించడం, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్లు, సీట్ బెల్టుల వాడకం, ట్రాఫిక్ నియమాలు పాటించడం తదితర వాటిపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించినట్లయితే సురక్షితంగా ప్రయాణం చేసి ఇంటికి చేరవచ్చని అన్నారు.ప్రతి వాహనదారుడు ఏకాగ్రతతో వాహనం నడుపుతూ రోడ్డు నియమాలు పాటించినట్లయితే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు.ముఖ్యంగా వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు, రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా



ప్రజలకు యువతకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని అన్నారు.మొబైల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపొద్దు అని ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని కోరారు, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసే ఆటోలు, ఇతర ప్రైవేటు రవాణా వాహనాలు పరిమితికి మించి తీసుకెళ్లకూడదని అన్నారు. ముఖ్యంగా ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులను, ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలకు కారణాలు వాటి నివారణ చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా మందడి ఉపేందర్ రెడ్డి ఏకగ్రీవం

## శుభాకాంక్షలు తెలిపిన ఆర్డీఓ కృష్ణారెడ్డి, టీజీఓ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ ప్రసాద్

భువనగిరి, జనవరి 2(ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ సంఘాల





జాయింట్ యాక్షన్,కమిటీ చైర్మెన్ మందడి ఉపేందర్ రెడ్డి తెలంగాణ,గెజిటెడ్ అధికారుల రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేసినారు.ఈసందర్భంగా టీజీఓ యాదాద్రి జిల్లా అధ్యక్షులు,సేకూరి జగన్ మెహన్ ప్రసాద్,మాట్లాడుతు మందడి ఉపేందర్ రెడ్డి గతంలో టీఎన్జిఓ,యూనియన్ నందు రెండు పర్యాయాలు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా మరియు గత 30,సం రాలుగా రాష్ట్ర,ఉద్యోగ సంఘాల నందు వివిధ హోదాలలో పనిచేస్తూ జిల్లాలోని ఉద్యోగుల,పెన్షనర్ల మరియు కార్మికుల సమస్యల పరిష్కారంలో జిల్లా ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ గా ఉంటూ ఉద్యోగులకు అత్యుత్తమ సేవలందించినారని తెలిపారు. అనంతరం మందడి ఉపేందర్ రెడ్డి ని జిల్లాకు చెందిన వివిధ ఉద్యోగ,సంఘాల నాయకులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజస్వ మండలాధికారి,యం.కృష్ణా రెడ్డి,టీఎన్జిఓ అధ్యక్షుడు డి.భగత్, కార్యదర్శి యం.డి. ఖదీర్,కోశాధికారి కంచనపల్లి శ్రీకాంత్, జిల్లా ట్రెసా అధ్యక్షులు ఎం. కృష్ణ కార్యదర్శి ఆర్. శ్రీకాంత్ కలెక్టరేట్ ట్రెసా అధ్యక్షులు పి.రామారావు,ప్రియాంక మేఘలత మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ ముదిరాజ్ యూత్ అధ్యక్షుడిగా కనకరాజు

ఆలేరు జనవరి 2 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పెద్దమ్మ ముదిరాజు యూతు అధ్యక్షునిగా కనకరాజు ప్రధాన కార్యదర్శిగా కాటబోయిన రాజు,ఉపాధ్యక్షులుగా కనకయ్య, గౌరవాధ్యక్షులుగా సునీల్, కోశాధికారిగా మహిపాల్,శుక్రవారం ఏకగ్రీవంగా



ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్టబోయిన చంద్రం, సుధాకర్, కర్ణాకర్, వెంకటేష్ ,రవి ,రాజు, రవి ,బాలరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ హనుమంతరావు కలిసిన ఎమ్మార్వో ఆంజనేయులు

ఆలేరు, జనవరి 2(ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల తాసిల్దార్ ఆంజనేయులు డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్ శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నీ కలెక్టర్



కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలేరు తాసిల్దారు సిబ్బంది తదితరు పాల్గొన్నారు

# 3 వ ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రతినిధిగా కర్ల శ్రీనివాస్ ఎంపిక

మఠంపల్లి జనవరి 2 (ప్రజా జ్యోతి):
ఆంధ్ర సారస్వత పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో దివ్య నందమూరి తారక రామారావు ప్రధాన వేదికపై మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు జనవరి 3,4,5



తేదీలలో శ్రీ సత్య సాయి స్పిర్చువల్ సిటీ ప్రాంగణం ఏటుకూరు హైవే గుంటూరులో జరుగుతున్నాయి.ఈ మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రతినిధిగా మఠంపల్లికి చెందిన కవి గాయకుడు కర్ల శ్రీనివాస్ ఎంపికయ్యారు.ఈ ప్రపంచ తెలుగు మహాసభలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు,మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎంపీ లు,అధికారులు,కవులు కళాకారులు సాహితీ సంస్థల అధ్యక్షులు సాహితీ సంస్థలు పాల్గొంటారు.ప్రపంచ రికార్డుల గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ సారస్వత పరిషత్తు అధ్యక్షులు పి.రామచంద్రరాజు ముఖ్య సమన్వయ కర్త 3వ ప్రపంచ తెలుగు మహాసభలు పాల్గొంటారు.మఠంపల్లి నుంచి కర్ల శ్రీనివాస్ 3 వ ప్రపంచ తెలుగు మహాసభలు ప్రతినిధి గా ఎంపిక కావడం పట్ల బంధుమిత్రులు మఠంపల్లి గ్రామస్తులు అభినందనలు తెలిపారు

# కోదాడ కబడ్డీ దిగ్గజం ఖాజా భాయ్ ఆశయాలను సాధించాలి

## ఘనంగా ఖాజా బాయ్ 36వ వర్ధంతి

కోదాడ టౌన్,జనవరి 2 (ప్రజా జ్యోతి):
కబడ్డీ క్రీడకు ప్రాణం పోసి జాతీయ స్థాయిలో కోదాడ ప్రాంతానికి గుర్తింపు తెచ్చిన క్రీడా మాంత్రికుడు స్వర్గీయ ఖాజా భాయ్ ఆశయాలను సాధించాలని సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు ఎండి మహబూబ్ జానీ అన్నారు. ఖాజా భాయ్ 36 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ నివాసంలో అన్ని పార్టీల నాయకులు, కబడ్డీ క్రీడాకారుల ఆధ్వర్యంలో కేబి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఆయన



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1970–90 కాలంలో కోదాడలో కబడ్డీ అంటే ఖాజా భాయ్, ఖాజా భాయ్ అంటే కబడ్డీ అన్నట్లుగా పేరుండేదని సీనియర్ క్రీడాకారులు గుర్తు చేసుకున్నారు. క్రమశిక్షణతో కూడిన శిక్షణనిస్తూ ఎంతో మంది సామాన్య యువకులను జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేలా ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కోదాడ కబడ్డీకి ప్రత్యేక ముద్ర వేయడంలో ఆయన పాత్ర అమోఘమని కొనియాడారు. నేటి తరం క్రీడాకారులు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, ఎంఈఓ సలీం షరీఫ్, బాగ్దాద్, భాజాన్, షఫీ,శామీ, ఖాజా మొయినుద్దీన్, మాతంగి బసవయ్య, కొండలు నామా నరసింహారావు, కాంపటి శ్రీను, లాయర్ రాజన్న, పంది తిరపయ్య, గంధం పాండు, రామారావు, పిడతల శ్రీను, రహీం, ఖాజా గౌడ్, బాబా, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మాజీ ప్రభుత్వ విప్ సునీతకు మాజీ డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి కి పుష్పగుచ్చం అందజేత

ఆలేరు జనవరి 2 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శరాజిపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ రెండో వార్డు నెంబర్ చిలుకు నీరోష స్వామి శుక్రవారం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర తెలియజేసి అనంతరం పుష్పగుచ్చం అందించారు. తదుపరి గొంగిడి దంపతులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీకి కలిసి శుభాకాంక్షలు తెలిపిన యాస జనతా రెడ్డి

నూతనకల్. జనవరి 02 ప్రజా జ్యోతి :



భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ లోని అంబర్ పేట క్యాంపు కార్యాలయంలో సూర్యాపేట డిసిసి వైస్ ప్రెసిడెంట్ యాస జనతా రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు .. ఈ మేరకు ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తుంగతుర్తి కి కల్వకుంట్ల కవిత రాక

తుంగతుర్తి, జనవరి 2, (ప్రజా జ్యోతి):
నేడు జనం బాట కార్యక్రమం లో భాగంగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తుంగతుర్తి కి వస్తున్నట్లు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి ఓ ప్రకటనలో తెలిపారు.



ఉదయము 9:30 గంటలకు అర్వపల్లి మండలం లో ఉన్న సీతారాంపురం వద్ద శిథిలావస్థలో ఉన్న ఎస్సారెస్పీ కాలువను పరిశీలిస్తారని, 11 గంటలకు తుంగతుర్తి మండల కేంద్రంలో నిలిచిపోయిన 100 పడకల ఆసుపత్రి నీ పరిశీలిస్తారని 12 గంటలకు కరివిరాల కొత్తగూడెం స్టేజి వద్ద మారోజు వీరన్న విగ్రహానికి నివాళులర్పిస్తారని అన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామం వద్ద ఉన్న మిషన్ భగీరథ పథకం పరిశీలన చేయనున్నట్లు ఆమె తెలిపారు.కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మరో ఉద్యమానికి శ్రీకారం

## జనవరి 4న కోదాడకు కల్వకుంట్ల కవిత

కోదాడ టౌన్, జనవరి 2 ( ప్రజా జ్యోతి):
పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా పోయిందని, ఎన్నికల హామీలో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల భూమి, పెన్షన్, సంక్షేమ బోర్డు వంటి హామీలను



ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, ఉద్యమకారుల పక్షాన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని తెలంగాణ ఉద్యమకారుడు గన్న శ్యామ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 4 తేదీన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరో ఉద్యమ శ్రీకారంలో భాగంగా కోదాడ విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కోదాడ నియోజకవర్గ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం ఉద్యమించిన ఉద్యమకారులు, అభిమానులు హాజరుకావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు పెన్షన్ సంక్షేమ బోర్డు 250 గజాల ఇళ్ల స్థలం లాంటి హామీలు ఇచ్చి మాట మర్చిపోయిందని ఆరోపించారు. ఎన్నికల హామీలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి: సర్పంచ్ దున్న శ్రీనివాస్

నడిగూడెం, జనవరి 2, ప్రజాజ్యోతి:
నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శుక్రవారం నడవడం శుక్రవారం నడిగూడెం మండల



కేంద్రంలో నూతన సంవత్సరం సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని, మహిళలను కోటీశ్వరు లుగా చేయడం కోసం మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్ బంకులు, విద్యుత్ బస్సులను వారికి వారికి కేటాయిస్తుందన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు,మహిళలు సంతోషమ్మ,మేరమ్మ, రాజ్యం,రాములమ్మ,ఈదమ్మ, లక్ష్మి ,కళ్యాణి,పుష్ప, అనూష,సుజాత, రేణుక,జానమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత

చిట్యాల జనవరి 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):
చిట్యాల పట్టణానికి చెందిన గుంటోజు వెంకన్న చారి ఇటీవల హార్ట్ స్ట్రోక్‌తో అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల ఆయనతో కలిసి



చదువుకున్న స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో చిట్యాల జడ్పీహెచ్ఎస్ పాఠశాల 1995–96 విద్యాసంవత్సరం ఎస్ఎస్సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం మృతుడి నివాసానికి చేరుకుని భార్య పద్మ, కుమారుడు వంశీని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని, తమ వంతు సహాయంగా పూర్వ విద్యార్థులు సేకరించిన మొత్తం రూ. 26, 000 నగదు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనుకోని విధంగా కుటుంబ పెద్దను కోల్పోయిన బాధను తట్టుకునేందుకు ఈ సహాయం కొంతైనా ఉపశమనంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దక్కన్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన



**కమ్మర్ పల్లి జనవరి 2,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం కొనసముందర్ గ్రామంలో ద్వాక్రా మహిళా భవనం ఆవరణలో దక్కన్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా లోన్లు,వ్యక్తిగత వ్యాపార లోన్లు,ఇన్సూరెన్స్,అలాగే సైబర్ మోసాలపై జాగ్రత్తలు వంటి అంశాలపై మహిళలకు,రైతులకు వివరించారు. కళాబృందం ప్రదర్శనల ద్వారా సైబర్ మోసాలపై అవగాహన కల్పించి, అనవసరమైన ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని,ప్రభుత్వ పథకాలపై పూర్తి సమాచారం తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జారం రాకేష్,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్,రాజు ఐకెపి సీసీ రవి,గ్రామ మహిళా సంఘం కార్యదర్శి,నస్రిన్ వివోఏలు,బాలమణి, లత,నయాన,దక్కన్ గ్రామీణ బ్యాంకు సిబ్బంది ద్వాక్రా మహిళలు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమానికి ఎంపికైన కోనాపూర్ పాఠశాల

**కమ్మర్ పల్లి జనవరి 2,ప్రజా జ్యోతి.** రాష్ట్ర వ్యాప్తంగా రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో మూడు నెలల పాటు ఉచి తంగా కరాటే శిక్షణ ఇస్తున్నారు. అందులో భా గంగా కోనాపూర్ ఉన్నత పాఠశాల లో కరాటే మాస్టర్ రోహిత్ ఆధ్వర్యం లో విద్యార్థులకు శిక్షణ శు క్రవారం ప్రారంభిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చౌడారావు రాంప్రసాద్ మాట్లాడుతూ.. ఆత్మరక్షణ నైపుణ్యాల వల్ల బాలికల్లో సెల్ఫ్ కాన్ఫిడేన్స్, భౌతిక వికాసం,మానసిక వికాసం, అలవడుతుందని , ఆత్మ రక్షణ మాత్రమే కాకుండా ఇతరులను కూడా రక్షించ వచ్చని తెలిపారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 262 పా ఠశాలలలో శిక్షణ కు ఎంపిక చేసిన ప్రభుత్వం కరాటే ఇన్స్ట్రక్టర్ లకు రూ:15,000 గౌరవ వేతనం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు ఏదైనా ఆపత్కర సమయంలో తమను తాము రక్షించుకునే విధంగా శిక్షణ దోహదపడుతుందన్నారు. మూడు నెలల పాటు వారానికి మూడుసార్లు శిక్షణ ఉంటుందని, శిక్షణ ద్వారా ఆత్మ రక్షణ మాత్రమే కాకుండా భవిష్యత్తు లో ఉపాధి అవకాశాలు కూడా ఉ ంటాయని , విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. అనంతరం కరాటే మాస్టర్ విద్యార్థినులకు కరాటే శిక్షణలో భాగంగా మెళు కువలను నేర్పించారు.

## కమ్మర్‌పల్లిలో కుక్కల బెడద, ద్విచక్ర వాహనదారులకు ముప్పు



**కమ్మర్‌పల్లి జనవరి 2, ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ ద్విచక్ర వాహనదారులను వెంబడిస్తున్నాయి. దీంతో పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు. శుక్రవారం ఉదయం మండల కేంద్రంలో కుక్కలు ముగ్గురిపై దాడి చేయగా,వారిలో బాలకిషన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని చికిత్స నిమిత్తం మెట్పల్లి ఆస్పత్రికి తరలించారు. ఇటీవల కాలంలో కుక్కల బెడద పెరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో రహదారులపై ప్రయాణించడం కష్టంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. కుక్కల సమస్యపై తక్షణ చర్యలు తీసుకుని ప్రజలను రక్షించాలని స్థానిక సర్పంచ్,కార్యదర్శిని గ్రామాభివృద్ధి కమిటీ గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇందల్వాయి బస్టాండ్‌లో సిసిరోడ్ పనులు పూర్తి

- డిఎం ఆదేశాల మేరకు శంకుస్థాపన చేసిన కంట్రోలర్ దేవదాస్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) జనవరి. 2** ఇందల్వాయి బస్టాండ్లో గత 20 రోజులుగా చేపట్టిన సిసి రోడ్ నిర్మాణ పనులు డిఎం ఆదేశాల మేరకు విజయవంతంగా పూర్తి అయ్యాయి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగంగా నాణ్యంగా పూర్తి చేయడంలో కంట్రో దేవదాసు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. బస్టాండ్ పరిసరాల్లో రోడ్డు ఉన్న సమస్యలు కారణంగా వర్షాకాలంలో ప్రయాణికులకు అసౌకర్యాలు ఎదుర్కొనేవారు ఈ సమస్యను గుర్తించిన జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు కంట్రోలర్ దేవదాస్ పర్యవేక్షిస్తూ సకాలంలో సీసీ రోడ్డు పనులు పూర్తి చేయించారు అనంతరం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ప్రయాణికులు దేవదాస్ పనితీరును అభినందించారు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బాధ్యతగా పనిచేస్తున్నారని భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. అడుగు ఇచ్చిన ఇంగాల్వాయి బస్టాండ్ అభివృద్ధి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన దర్జీలు



**ధర్పల్లి: జనవరి/ 2 (ప్రజా జ్యోతి)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లను సన్మానించిన దర్జీ కులస్తులు ధర్పల్లి గ్రామంలో జరిగిన సర్పంచుల ఎన్నికల్లో విజయం సాధించి మేజర్ గ్రామపంచాయతీ అయిన ధర్పల్లి సర్పంచ్ గా చెలిమెల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గా ఎజ్జ్ శ్రీకాంత్, ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ ,వార్డ్ మెంబర్ రెబ్బ శ్రవణ్ లను శాలువాలతో సన్మానించిన మేర కులస్తులు ఈ సందర్భంగా ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం అన్ని సమకూరుస్తున్నారు అందుకే వారికి ధన్యవాదాలు అని కులస్తులు అన్నారు కొత్తగా ఎన్నికైన వార్డ్ మెంబర్ శ్రావణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు మాట్లాడుతూ మీకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ తప్పకుండా పనులు చేస్తుంది మన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశాల మేరకు మీ కులస్తులకు అన్ని పనులు మీరు కోరినవన్నీ సమకూరుస్తామని ఆయన అన్నారు సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ మాట్లాడుతూ మాట ఇచ్చిన ప్రకారం మన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉ ంటుందని ఎప్పటికీ కాంగ్రెస్ను మర్చిపోవద్దని మిమ్మల్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటున్నామని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో మేర కిషన్ సీనియర్ నాయకులు, రెబ కిషన్, శ్రీనివాస్, రెబ్బ గంగాధర్, మురళి తదితరులు పాల్గొన్నారు

### బ్రహ్మ కుమారిస్ నూతన సంవత్సర క్యాలెండర్

## ఆవిష్కరించిన ధర్పల్లి గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్



**ధర్పల్లి: జనవరి/ 2 (ప్రజా జ్యోతి)** ధర్పల్లి గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాపిత బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ సంస్థ ధర్పల్లి కేంద్రం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ లను గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, సభ్యులఅందరికీ క్యాలెండర్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా నూతన పాలక వర్గ సభ్యులను బ్రహ్మకుమారి సభ్యులు శాలువాలు కప్పి అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెలిమేల శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, ధర్పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలరాజు, అజయ్, అర్గుల రాజేశ్వర్,వార్డ్ సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది, బ్రహ్మకుమారి సంస్థ ధర్పల్లి ఇంచార్జ్ రేణుక అక్కయ్య సంస్థ సభ్యులు శ్రీనివాస్, మోతె గంగారెడ్డి, సురేందర్ నాయక్, నరేష్, వైభవ్, కుమార్, చక్రపాణి,తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత



**రామారెడ్డి జనవరి 02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని కన్నాపూర్ గ్రామ పంచాయతీ వర్కర్ కరికే నర్సింలు తల్లి మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ఆర్థిక కంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు సర్పంచ్ గొల్ల మహేష్ పంచాయతీ కార్యదర్శి లావణ్య, యాత్వంత్ రావు ఉపసర్పంచ్,శగా నవీన్,హరీష్,ప్రశాంత్, లావణ్య, రవళి, విజయ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బిక్షపతి, తమ వంతు సహాయం గా 20500/- ఇరువై వేల ఐదు వందల రూపాయలు ఇవ్వడం జరిగింది.

## కలెక్టర్ కు సన్మానం చేసిన నూతన సర్పంచ్



**రామారెడ్డి జనవరి 02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రం లో ఆయా గ్రామాలలో సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను మర్యాదపూర్వ కంగా కలిసి న రామారెడ్డి గ్రామ నూతన సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ హనుమాయల నవీన్, జిల్లా కలెక్టర్ ను సన్మానించి సత్కరించడం జరిగింది.

## ఎంపీడీవో, ఎంపీఓకి సన్మానం



**రామారెడ్డి జనవరి 02 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామం నూతన సర్పంచ్ అటికల కిషన్ యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా ను, ఎంపీఓ తిరుపతి రెడ్డి లను కలిసి సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## విద్యార్థుల విద్యా సామర్థ్యాల పరిశీలిన

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**రామారెడ్డి జనవరి 02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.తరగతి గదిలో విద్యార్థులతో బోర్డుపై గణితశాస్త్ర లెక్కలు వ్రాయించి, వారి విద్యా స్థాయిని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థిని నీ అభినందించారు.విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ చూపాలని,



ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి, తరగతి గదుల్లో విద్యార్థులతో పరస్పర చర్చ జరిపి, బోధనా ప్రక్రియను గమనించారు. బోర్డుపై ప్రశ్నలు వ్రాయించి విద్యార్థులతో సమాధానాలు చెప్పిస్తూ వారి అవగాహన స్థాయిని అంచనా వేశారు.విద్యార్థుల్లో ప్రాథమిక నైపుణ్యాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా లక్ష్యంగా పెట్టుకుని చదవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఇందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, వారి లోపాలను గుర్తించి తగిన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికి తీసే విధంగా బోధన సాగించాలని, పరీక్షలకు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు.అలాగే స్కూల్ ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఆర్డిఓ వీణ, డీఈవో రాజు, తహసిల్దార్ ఉమలత, ఎంఈఓ ఆనందరావు తదితరులు ఉన్నారు.

### కుక్కల నివారణకు

## పాలక వర్గం సమావేశం

**కమ్మర్ పల్లి జనవరి 2,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రం లో కుక్కల నివారణకు శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్,, పంచాయతీ పాలకవర్గం, గ్రామ కమిటీ అధ్యక్షులు మీటింగ్ కూర్చొని మాట్లాడటం జరిగింది . ఒక రెండు రోజుల్లో కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటామని మాట్లాడడం జరిగింది గ్రామ ప్రజలు ఒక రెండు రోజులు జాగ్రత్తగా ఉండాలని మనవి.

## వాహనాల నిలుపు

### సముదాయ షెడ్డును ప్రారంభించిన జిల్లా ఎస్పీ





**కామారెడ్డి ప్రతినిధి జనవరి 2. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలోని వాహన విభాగంలో నూతనంగా నిర్మించిన వాహనాల నిలుపు సముదాయ షెడ్డును జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న పోలీస్ వాహనాలు ఎల్లవేళలా సిద్ధంగా ఉండేలా, క్రమబద్ధంగా నిలిపివుంచే ఉద్దేశ్యంతో మరియు ఈ వాహనాలు వర్షం,ఎండ వంటి వాతావరణ ప్రభావాలకు లోనుకాకుండా భద్రంగా ఉండే విధంగా ఈ షెడ్డును నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ వాహనాలు తక్షణమే అందుబాటులో ఉండటం చాలా ముఖ్యమని, అందుకే ఈ వాహనాల నిలుపు సముదాయ షెడ్డును ఏర్పాటు చేసుకొని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ చర్య వల్ల పోలీస్ స్పందన వేగం మరింత పెరిగి, ప్రజలకు త్వరితగతిన మరియు సమర్థవంతమైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నర్సింహారెడ్డి, మోటర్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్ కుమార్, ఆర్ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సంక్రాంతికి వస్తున్నాం

- జాగ్రత్తలు తీసుకో - లేదంటే మీ సంపద మాదే

- అని ఎదురుచూస్తున్న దొంగలు!

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 2. (ప్రజాజ్యోతి)** సంక్రాంతికి ఊరు పిలుస్తుందని, బంధువుల కలయిక మధ్య "రెండు రోజులే కదా" అని ఇంటికి తాళం వేసి వెళ్తాం. కానీ అదే విషయం దొంగలకు పెద్ద ప్రకటనగా మారుతుంది అనే విషయం గుర్తించాలి.తాళం బయటకి అగుపించేలా ఉండడం, ఇంటి ముందు లైట్లు లేకపోవడం, పత్రికలు పేరుకు పోవడం వంటి చిన్నచిన్న సంకేతాలు దొంగలను ఆహ్వానిస్తాయి. మనకు అవి సాధారణ విషయాలుగా కనిపించినా, దొంగలకు మాత్రం అవే అవకాశాల సూచికలు. ఈ నిర్లక్ష్యమే వారి ధైర్యానికి బలం అవుతుంది.జాగ్రత్తలు తీసుకోలేని ఆ ఒకటి రెండు రోజులే మన జీవిత కష్టార్జితాన్ని మాయం చేస్తాయి. పండుగ ముగించి తిరిగి ఇంటికి వచ్చాక జరిగిన నష్టం చూసి తట్టుకోలేక పోతాం. అప్పుడు అర్థమవుతుంది—ముందు జాగ్రత్తలు లేకపోతే ఆనందం ఆవేదనగా మారుతుందని.అందుకే ఈ సంక్రాంతికి పోలీసు వారు తెలిపే జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకుందాం. 1. బలమైన మరియు బయటకు అగుపడకుండా ఉండే తాళం వేయడం 2. ఇంటి ముందు పక్కల లైట్లు వెలిగేలా చూసుకోవడం 3. విలువైన మరియు బంగారు వస్తువులు మీ వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంకులో దాచుకోవడం 4. పక్కింటి వారికి & పోలీసు స్టేషన్ నందు సమాచారం ఇవ్వడం 5. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం 6.అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంఅన్ని జాగ్రత్తలు పాటిద్దాం... కష్టార్జితాన్ని కాపాడుకుందాం." ఈ సంక్రాంతి మనకు పండుగ మాత్రమే కాదు—మన బాధ్యతలను మరింత గుర్తుచేస్తాయిఇంటికి తాళం వేసేటప్పుడు తీసుకున్న జాగ్రత్తలు ఏళ్ల తరబడి సంపాదించిన సంపదను కాపాడుతుంది. కావున ప్రజలందరూ జాగ్రత్తలు పాటించ వలసిందిగా జిల్లా జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర తెలిపారు

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్







**రామారెడ్డి జనవరి 02 (ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుడు నిర్మించుకుంటున్న ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణ పనుల పురోగతిని గమనించిన కలెక్టర్, లబ్ధిదారుడితో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఇప్పటి వరకు ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు, తీసుకున్న రుణ వివరాలు, దశల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల కేటాయింపు పరిస్థితి, గతంలో నివసించిన ప్రాంతం, ప్రస్తుతం చేస్తున్న పని తదితర అంశాలపై లబ్ధిదారుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, నాణ్యతతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అనంతరం గిద్ద గ్రామంలో డ్రైనేజీ కాలువలు, రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రత, పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు చేపడుతున్న చర్యలను ఆయన గమనించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే పిచ్చి మొక్కలు, చెత్తను పూర్తిగా తొలగించాలని, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా నిరంతరం శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కల తొలగింపుతో పాటు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఆర్డీవో వీణ, తహసిల్దార్ ఉమలత, డిపిఎం,డిఎం,సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## పింఛన్ దారులకు టిఫిన్ ఏర్పాటు



**గిరెడ్డిపేట్,జనవరి02(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గ్రామా సర్పంచ్ భూమా యాదాగౌడ్ పింఛన్ దారులకు టిఫిన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మండలంలో ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో గ్రామంలో పెన్షన్ తీసుకుంటన్న ప్రతి ఒక వ్యక్తికి ఆటో సదుపాయంతో పాటు టిఫిన్ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం గ్రామంలోని పింఛన్ దారులకు టిఫిన్ ఏర్పాటు అందించినట్లు సర్పంచ్ తెలిపారు.ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాటలను నిలబెట్టుకున్న సర్పంచ్ ను దింతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# పేదలకు చట్టాలు రక్షణ కావాలి

– మల్లికార్జున్ పాటిల్



నారాయణఖేడ్ జనవరి 2 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా మనూర్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మనూర్ ఎస్ ఐ కోటేశ్వరరావు తో తొర్నల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పటేల్, దళిత నాయకులు ఆంబోజి మాట్లాడుతూ.... నిరుపేద ప్రజలకు చట్టాలు రక్షణ కావాలని, నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చొరవ తీసుకున్నప్పుడే నేరాలు తగ్గుముఖం అవుతాయని తెలిపారు. రక్షకభటుల పైన ప్రజల్లో విశ్వాసం కలిగే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. సమాజంలో రోజురోజుకు అరాచకాలు పెరిగిపోతున్నాయని చట్టాలు పకడ్బందీగ అమలు చేస్తే తప్ప అవి తగ్గుముఖం పట్టే పరిస్థితిలో లేవన్నారు. చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించే అవసరం ఉందన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు చట్టాల పైన అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, మేధావులు, లాయర్లు, విద్యావేత్తలు సంయుక్తంగా అవగాహన కల్పించే బాధ్యత మనందరిది అన్నారు.

# బ్లాంకెట్‌లు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 02 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్పందించి బ్లాంకెట్స్ అందించిన అధికారులు , ప్రజా ప్రతినిధులు, పాత్రికేయుల కుజిల్లా కలెక్టర్ రాహుల్ రాజు క ృతజ్ఞతలు తెలిపారు. శు క్రవారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, శాలువాలకు బదులు విద్యార్థులకు చలి నుంచి రక్షణ పొందే బ్లాంకెట్స్ అందించాలని ఒక ప్రణాళిక తోటి ముందుగానే సమాచారం అందించిన మేరకు స్పందించి పెద్ద ఎత్తున బ్లాంకెట్స్ అందించినందుకు జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాత్రికేయు లకు ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. వివిధ సంక్షేమ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 2500 బ్లాంకెట్స్ అవసరం ఉన్నాయని సుమారు 1000 కి పైగా బ్లాంకెట్స్ రావడం జరిగిందని విద్యార్థులకు వెంటనే పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

# రెవెన్యూ శాఖపై నమ్మకం పెంచాలి



సిద్దిపేట, జనవరి 3,(ప్రజాజ్యోతి) : రెవెన్యూ శాఖపై ప్రజల గౌరవం, విశ్వాసం మరింత పెరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో ట్రేసా ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రేసా క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రజలకు అవసరమైన సేవల కోసం ముందుగా రెవెన్యూ అధికారులనే ఆశ్రయిస్తారని పేర్కొన్న కలెక్టర్, పారదర్శకంగా సేవలందించి శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయడంలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఏవో రాజ్‌కుమార్, ట్రేసా నాయకులు అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ పద్మశాలి

# సంఘానికి సహకారం అందిస్తాం



సిద్దిపేట, జనవరి 02, (ప్రజా జ్యోతి): ఇందిరానగర్ పద్మశాలి సంఘానికి ఎల్లవేళల సహకారం అందిస్తామని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. ఇందిరా నగర్ పద్మశాలి సంఘం 2026 సంవత్సర క్యాలెండర్‌ను సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పద్మశాలి సంఘానికి ఎల్లవేళల సహాయ సహకారం అందిస్తామని తెలిపారు. గతంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సహకారంతో భవన నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.స్మ ృతి వనం ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా క ృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాపెల్లి విటోభ, బీఆర్ఎస్ నాయకులు బింగి రాజేశం, సంఘం అధ్యక్షుడు సామల విఠల్, ప్రధాన కార్యదర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలి




సిద్దిపేట, జనవరి 2, (ప్రజా జ్యోతి): రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రెండేళ్లుగా రిటైర్మెంట్ బకాయిలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సామాజిక వేత్త బక్క జడ్సన్ తెలిపారు.ఈనెల 5న రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న చలో అసెంబ్లీ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను జడ్సన్, రిటైర్డ్ ఎంప్లాయిస్ వెలోర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పొన్నమల్ల రాములతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు.జీపీఎఫ్, జీఐఎస్, కమ్యూటేషన్, గ్రాట్యుటీ తదితర బకాయిలు భారీగా పెండింగ్‌లో ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 42 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దురద ృష్టకరమన్నారు. ప్రభుత్వం తక్షణమే బకాయిలు విడుదల చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు. ఈనెల 5న జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు

## హాస్టల్ విద్యార్థులను ఫుల్‌గా తాగి వచ్చి

# చిత్ర హింసలు పెడుతున్న వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

– ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలోఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతికి వినతిపత్రం అందజేత

– హాస్టలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నారాయణఖేడ్ జనవరి 1 (ప్రజా జ్యోతి) నారాయణఖేడ్ నియోజకవర్గంలోనీ సిర్గాపూర్ మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టల్ విద్యార్థులను తాగి వచ్చి విద్యార్థులను చిత్ర హింసలు పెడుతున్న వార్డెన్ కిషన్ నాయక్ ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ఉమా హారతి సబ్ కలెక్టర్ కు వినతి పత్రం శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొఠారి నరసింహులు మాట్లాడుతూ... నారాయణఖేడ్ నియోజకవర్గంలోనీ సిర్గాపూర్ మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టల్ విద్యార్థులను ఫుల్ గా తాగి వచ్చి విద్యార్థులను కులం పేరుతో దూషిస్తూ, అనరాని పదజాలంతో తిడుతూ,కొడుతూ చిత్ర హింసలు పెడుతున్న వార్డెన్ కిషన్ నాయక్ ను వెంటనే తొలగించాలన్నారు. విద్యార్థులను మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా పురుగుల అన్నం,నీళ్ళ చారు పోస్తున్న పరిస్థితి ఉందన్నారు. విద్యార్థులకు అసలు మెనూ అంటేనే తెలియదన్నారు. హాస్టల్లో విద్యార్థులకు తాగడానికి నీళ్లు లేక అన్నింటికి అవే నీళ్ళు ఉపయోగిస్తున్నారు. వాష్ రూమ్స్ లేక బయటకు వెళ్తున్నారు. చదువుకుందాం అనుకున్న కరెంటు లేకపోవడం అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని గతంలోనే జిల్లా అధికారి అఖిలేష్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన ఫలితం లేకపోయిందన్నారు. ఆయన వచ్చినప్పుడల్లా తాగి వచ్చి పురుగుల మందు అన్నంలో కలిపి చంపేస్తాను,బిల్డింగ్ మీద నుంచి గెంటేస్తాను అని బెదిరిస్తూ కొట్టడమేంటని మండి పడ్డారు. వెంటనే అధికారులు స్పందించి హాస్టల్ విద్యార్థులను చిత్ర హింసలు పెట్టిన వార్డెన్ కిషన్ నాయక్ ను వెంటనే సస్పెండ్ చేసి, హాస్టల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యాకులు లక్ష్మణ్,మండల నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి మండల

# సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా చంద్రం కృష్ణ గౌడ్





కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 2 కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కౌడిపల్లి సర్పంచ్ చంద్రం క ృష గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కౌడిపల్లి గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మండల సర్పంచుల సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు మెజారిటీగా మద్దతు ఇవ్వడంతో చంద్రం క ృష గౌడ్ ఏకగ్రీవంగా ఫోరం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. అదే సమయంలో మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షుడు చంద్రం క ృష గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులందరికీ పేరుపేరునా క ృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో సర్పంచులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటానని, ఒక్క ఫోన్ కాల్ చేస్తే సమస్యను పరిష్కరించే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గం:అధ్యక్షుడు: చంద్రం క ృష గౌడ్ %--% కౌడిపల్లిఉపాధ్యక్షులు:బోయిని వీరయ్య %--% సదాశివపల్లిమాలోత్ రమేష్ నాయక్ %--% మ(రి)చెట్టు తండాప్రధాన కార్యదర్శి: గొల్ల శేకులు %--% బూర్గుగడ్డకోశాధికారి: సాలె పద్మ వెంకటేశం %--% ము(త్రా)జ్ పల్లిసంయుక్త కార్యదర్శి: కోదూరి రాములు %--% కన్నారంప్రచార కార్యదర్శి: ధరావత్ రాజు నాయక్ %--% కుషన్ గడ్డ తండాకార్యవర్గ సభ్యులు:లక్ష్మీ కుమార్ (వెంకటాపూర్ ఆర్), మూడ్ ధన్ సింగ్ (కొత్త చెరువు తండా), బాంచా దుర్గమ్మ నాగభూషణం (రాజీపేట), కుర్మా స్వప్న శేకులు (రైలాపూర్), కాట్రోత్ శోభా హరి సింగ్ (జాజితాండ), కేతావత్ శ్యామిలి పరములాల్ (లింగంపల్లి తండా). ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రం దుర్గా గౌడ్, పుండరీకం గౌడ్, ఓం ప్రకాష్, కౌడా శ్రీనివాస్ గుప్త, వెంకటేశం గుప్తా, మల్లికార్జున్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, రాగుల భూమయ్య పటేల్, కుర్మా లక్ష్మణ్, ఉపసర్పంచ్ మంగళపర్తి శ్రీకాంత్, అలాగే వెంకటేశ్వరరావు, పాం శేఖర్, మల్లేశం, ఎగెల్లి నాగరాజు, రమేష్, బచ్చలి నాగరాజు, మంగలి అశోక్ నాయి, వీరేశ్ గౌడ్, వంజరి శ్రీకాంత్, సుధాకర్, సురేష్, పోచయ్య, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన ఉపసర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన సర్పంచ్ కృష్ణ గౌడ్





కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి2 కౌడిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సర్పంచ్ చంద్రం క ృష గౌడ్ , ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్ ,వార్డు సభ్యులు గ్రామంలో సుడిగాలి పర్యటన చేశారు. గ్రామంలో మంజూరైన , నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో నిర్మాణ పనులపై ఆరా తీశారు .ఈ సందర్భంగా క ృష గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి సొంతింటి కలను నెరవేర్చే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. కౌడిపల్లి గ్రామానికి మొత్తం 32 ఇండ్లు మంజూరు కాగా అందులో ప్రస్తుతం 18 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని మరో ఏడు ఇండ్లు రెండు రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అలాగే మరో ఏడు ఇండ్లు ఇతర కారణాలవల్ల నిలిచిపోయాయని వాటిని కూడా అధికారులతో చర్చించి పనులు ప్రారంభమయ్యే విధంగా చూస్తానని అన్నారు. అందరి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో చర్చించారని ఇండ్ల నిర్మాణానికి డబ్బులు లేక ఇబ్బందులు పడేవారు ఉంటే తన ద ృష్టికి తీసుకువస్తే కాంట్రాక్టర్ తో చర్చించి ఇందిరమ్మ ఇండ్లకు వచ్చే బిల్లుతో ఇల్లు పూర్తి చేసే విధంగా నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చాడు. అలాగే గ్రామంలో సుడిగాలి పర్యటన చేసి గ్రామంలో మంచినీటి సమస్యను నల్లాలు ఇంటింటికి యేలా అందుతున్నాయి ప్రతి ఇంటికి స్వయంగా చూసి తెలుసుకున్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు క ృషి చేస్తానని గ్రామస్తులు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు చెప్పాలని సమస్య పరిష్కరించేందుకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మక్బుల్ , మురళి నాయక్, రమేష్ నాయక్, దేవేందర్, గుడ్డంల లక్ష్మి శరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్ గుప్తా, శ్రీధర్ గుప్తా, వెంకటేశ్వరరావు, రాగుల భూమయ్య నాగరాజ్, సత్యనారాయణ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీకాంత్, అశోక్, వీరేష్ గౌడ్, సాకలి డాకయ్య ఏసు శేఖర్ యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత లివర్ హెల్త్ క్యాంప్ నిర్వహణ



సిద్దిపేట రూరల్, జనవరి 02,(ప్రజా జ్యోతి): సిద్దిపేట పట్టణ పద్మశాలి సమాజం, శ్రీ మార్కండేయ దేవాలయం ఆధ్వర్యంలో హైదరాబాద్ కి చెందిన మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత లివర్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ జోగు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో 5,000 రూపాయల విలువైన ఫైబ్రో స్కాన్, ఇతర లివర్ చెకప్స్‌ను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రేమ, యమునా, హరికిశాంత్‌తో పాటు పట్టణ పద్మశాలి సమాజం నాయకులు సూరం ప్రసాద్, పెద్ది అశోక్, గుండు రవితేజ, ఆంజనేయులు,మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరిగేషన్ కాల్వల నిర్మాణం పూర్తి చేయాలి



సిద్దిపేట రూరల్, జనవరి02, (ప్రజా జ్యోతి): గుర్రాలగొంది గ్రామ పరిధిలో అసంపూర్తిగా ఉన్న ఇరిగేషన్ కాల్వల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని నారాయణరావు పేట మండలం గుర్రాలగొంది గ్రామ సర్పంచ్ ఆకుల స్వప్న హరీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం రైతులతో కలిసి ఇరిగేషన్ శాఖ డీఈ ఆంజనేయులను కలిసిన ఆమె వినతి పత్రం అందజేశారు. చిన్నరాయిని చెరువును కాల్వల ద్వారా నింపడంతో పాటు గ్రామం గుండా వెళ్లే కాల్వల పనులు పూర్తిచేసి పంటలకు నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రాలగొంది, జక్కాపూర్, గోపులాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

– పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



సిద్దిపేట,జనవరి 02,(ప్రజా జ్యోతి) : సిద్దిపేటలో బీఆర్ఎస్ పార్టీ ఉనికి లేకుండా పనిచేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ పూజల హరిక ృష తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన హరిక ృష నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాల అమలు, ఇంకా చేపట్టాల్సిన అభివ ృద్ధి పనులపై చర్చించినట్లు చెప్పారు. గత రెండేళ్లుగా సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే రాబోయే ఏ ఎన్నికల్లోనైనా సిద్దిపేటలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయవచ్చని మహేష్ కుమార్ గౌడ్ సూచించారని హరిక ృష తెలిపారు.

# కూకట్ పల్లిలో రూ.2 వేల కోట్ల రూపాయల భూములను అమ్మింది కాంగ్రెస్ ప్రభుత్వం



**కూకట్ పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో దాదాపు 2000 కోట్ల రూపాయల భూమిని అమ్ముకొని, అభివృద్ధి కార్యక్రమాలకు రెండు కోట్లు ఇవ్వమంటే ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కార్పొరేటర్లతో కలిసి క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయిందని, మూడు కమిషనర్ల చేసి కూకట్ పల్లి నియోజకవర్గన్నీ ముక్కలు చేశారు అని విమర్శించారు. స్టడీ టూర్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం పది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారు అని, నగరంలో ప్రజలు రోడ్లు లేక డ్రైనేజీ లేక దోమలతో బాధపడుతున్నారు అని, కూకట్ పల్లి నియోజకవర్గానికి నిధులు ఇవ్వకుండా అభివృద్ధికి ఆపేశారు అని కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో రెండు వేల కోట్ల రూపాయల భూములను అమ్మింది కాంగ్రెస్ ప్రభుత్వం అని, రెండు కోట్ల రూపాయల అభివృధి పనులను బడ్జెట్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు అని తెలిపారు. కూకట్ పల్లిలో రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక శంకుస్థాపన చేయలేదు అని అన్నారు. ఎన్ని కుట్రలు పెట్టినా, ఎన్ని ప్రలోభాలు పెట్టిన రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే అని, ఫతే నగర్ బ్రిడ్జి, బాలానగర్ అండర్ పాసుకి టెండర్లు జరిగినా పనులు చేయట్లేదు రేవంత్ సర్కార్ పై మండిపడ్డారు. స్టడీ టూర్ విహారయాత్రను కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు వ్యతిరేకిస్తున్నారు అని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీకి సంబంధించిన నాయకులు బ్యానర్లు వేస్తే చట్టం ఉండదు, బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులు బ్యానర్లు పెట్టితే చించేస్తారు. రేవంత్ రెడ్డి రాక్షస పాలన జీవితంలో చూడలేదని, ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేసింది కేసీఆర్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి, రెండు వేల రూపాయల పెన్షన్లు, డబుల్ బెడ్ రూము ఇల్లు బిఆర్ఎస్ ప్రభుత్వమే ఇచ్చింది అని తెలిపారు. ఇప్పటికీ వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేయలేదని, బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం తప్ప అని అన్నారు. నల్ల చెరువు, సున్నం చెరువు అభివృధి పనులు చేసిన హైడ్రా నాలా నిర్మాణాలు, రిటైనింగ్ వాల్ వేయకుండా పనులు చేశారని అన్నారు. 20 సెంటీమీటర్ల వర్షంపడుతే మళ్ళీ ఇండ్లు మునిగిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో చెత్తలేకుండా ప్రణాళికలు చేసింది కేటీఆర్ అని, ప్రతి కాలానికి ఆటోలతో చెత్త తీసేవిధంగా ఏర్పాటు చేశాం అని తెలిపారు. స్వచ హైదరాబాద్ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే గుర్తు చేశారు. మున్సిపల్ శాఖ కూడా ముఖ్యమంత్రి పరిధిలోనే ఉందని అందుకే గత రెండేళ్లుగా అవకాశం దొరికిన ప్రతి సారి నియోజకవర్గం సమస్యల్ని పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తామని నేరుగా ప్రజల వద్దకు వెళ్లి గడిచిన పదేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించి పరిష్కారానికి నోచుకోని సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజల్లోనే ఎండగడతామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. కూకట్ పల్లి నియోజక వర్గం కార్పొరేటర్లు మాట్లాడుతూ.. ఒక నెల కాలంలో జిహెచ్ఎంసి కాలపరిమితి ముగియనున్నదని, స్టడి టూర్ పేరుతో మేయర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో విహారయాత్రకు ప్రజా ధనం వృథా చేయడమే అని వారు తెలిపారు. పదవీకాలం అయిపోయాక స్టడీ టూర్ దేనికి ఉపయోగం అంటూ మండిపడ్డారు. జిహెచ్ఎంసి కార్పొరేటర్లకు రెండు కోట్ల రూపాయలు ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటి వరకు రెండు రూపాయలు బడ్జెట్ ఇవ్వకుండా స్టడీ టూర్ వెళ్ళటం హాస్యాస్పదం అని తెలిపారు. ప్రజాధనం దుర్వినియోగం చేయటం ఇష్టం లేదు కాబట్టి కూకట్ పల్లి బిఆర్ఎస్ కార్పొరేటర్లం స్టడీ టూర్ వెళ్లట్లేదు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసిద్దీన్, పగుడాల శిరీష బాబురావు, మహేశ్వరి శ్రీహరి, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

- అభివృద్ధి నిర్మాణ పనులకు రూ. 2 కోట్లు ఇవ్వమంటే ఇబ్బంది పెడుతున్నారు
- రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో కూకట్ పల్లిలో ఒక్క శంకుస్థాపన కూడా చేయలేదు
- స్టడీ టూర్ పేరిట పది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

# హెచ్ఏఎల్ ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**బాలానగర్, జనవరి 03 (ప్రజా జ్యోతి) :** హెచ్ఏఎల్ ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం హెచ్ఏఎల్ హైదరాబాద్లోని సంఘం కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు రవి ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ను అధికారికంగా ఆవిష్కరించారు.

**ముదిరాజ్లను బీసీ–ఏ లోకి మార్చాలి :** క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షుడు రవి ముదిరాజ్ ముఖ్య డిమాండ్ను వినిపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా, ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ–డీ నుంచి బీసీ–ఏ కేటగిరీలోకి మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సామాజిక అభివృద్ధిపై దృష్టి: ఈ సందర్భంగా రవి ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గం అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక బృహత్తర సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రబలుతున్న నిరుద్యోగ సమస్య, పేదరికం, నిరక్షరాస్యతను రూపుమాపడానికి హెచ్ఏఎల్ ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన సభ్యులకు దిశానిర్దేశం చేశారు. సామాజిక మార్పు కోసం సంఘం సభ్యులు నిబద్ధతతో పని చేయాలని కోరారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ, సమావేశ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి సురేష్, కోశాధికారి తలారి సత్యనారాయణ, ఉమా మహేష్, సభ్యులు రోహిణి, చంద్రశేఖర్, బాల్రాజ్, సుదర్శన్, అమృత, శ్రీకాంత్, ప్రశాంత్, వెంకటేష్, శ్రీనివాస్, శ్రీధర్, హిమబిందు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**బీసీ–ఏ లోకి మార్చాలని రవి ముదిరాజ్ డిమాండ్**



# డబిల్ గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

**మహేశ్వరం, జనవరి 02, (ప్రజా జ్యోతి) :** డబిల్ గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని డబిల్ గూడ గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య అన్నారు. ఈ సందర్భంగా డబిల్ గూడ గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య మాట్లాడుతూ నేను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు భాగంగా వాటర్ సమస్య తీరుస్తానని చెప్పాను ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ గా గెలిచిన వెంటనే గ్రామంలో వాటర్ సమస్య కోసం బోరు వేసి నీటి సమస్య కోసం పరిష్కారం చేయడం జరిగిందని అదేవిధంగా త్రాగునీటి కోసం వాటర్ ఫిల్టర్ను ఏర్పాటుచేసి సోమవారం నాడు ప్రారంభి స్తానని సర్పంచ్ తెలిపారు. అదే విధంగా డబిల్ గూడ గ్రామం నుండి మాన్ సాన్ పల్లి మెయిన్ రోడ్డు వరకు రోడ్డు కూడా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని సర్పంచ్ తెలిపారు. ప్రజలు నాకు అవకాశం ఇచ్చి గెలిపించినందుకు వారికి పేరుపేరునా పాదాభివందనం తెలుపుకుంటూ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న ప్రజలు నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కారం చేస్తానని సర్పంచ్ తెలిపారు. డబిల్ గూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని సర్పంచ్ యాదమ్మ యాదయ్య అన్నారు. గ్రామ ప్రజల, పెద్దల, యువకుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని సర్పంచ్ అన్నారు. నేను చేసే అభివృద్ధికి ప్రజలు గ్రామ పెద్దలు సహకరించాలని సర్పంచ్ కోరారు.



- సర్పంచ్గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు
- సర్పంచ్గా గెలిచిన వెంటనే వాటర్ సమస్యను పరిష్కారం చేసిన
- డబిల్ గూడ గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ, యాదయ్య

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేడికొండ కుమార్



**కూకట్ పల్లి, జనవరి 03 (ప్రజాజ్యోతి) :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర సచివాలయంలో మేడికొండ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేడికొండ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏలాంటి పరిస్థితుల్లో ఉన్న పార్టీని విడలేదని, పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు కృషి చేస్తూ, కార్యకర్తలందరినీ ఏకతాటిపై తీసుకోని వచ్చి పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని అన్నారు.

## ఘనంగా చిగిరింత నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు....





**బాలాపూర్ జనవరి 02 (ప్రజా జ్యోతి) :** మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాదర్ గుల్ డివిజన్ పరిధిలోగల మాతృదేవోభవ అనాధాశ్రమంలో మీర్పేట్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సరికొండ బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో 150 మంది అభాగ్యులకి అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితం ఆనందకరంగా ఉండాలని అభాగ్యులకు అన్నదాన వితరణ భాగ్యాన్ని కలిగించిన చిగిరింత నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, సూర్లగంటి విజయ్, పెద్దబావి బాబు, రవి గౌడ్, ఓర్సు స్వామి, గిరి ముదిరాజ్, రవి కుమార్, ఆకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఈ ఎస్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్-2026 ఆవిష్కరణ



**బోయిన్ పల్లి, జనవరి 2 (ప్రజాజ్యోతి) :** మిలటరీ ఇంజనీరింగ్ సర్వీస్ ఉద్యోగుల ఐక్యత, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎంఈఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా ఐఎన్టియుసి అధ్యక్షులు డాక్టర్ సంజీవ్ రెడ్డి నివాసంలో క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ జనరల్ సెక్రటరీ పి.పర్శురాం మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగుల ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ కార్యవర్గ సభ్యులు, కార్యాలయ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడ్చల్ నుండి ఉదయగిరికి బస్సు సేవలు ప్రారంభించాలి

– డిపో మేనేజర్కు వినతిపత్రం అందజేత



**మేడ్చల్, జనవరి 2 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ బస్సు డిపో నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లాలోని ఉదయగిరికి నిలిపివేసిన బస్సు సేవలను తిరిగి ప్రారంభించాలని కోరుతూ మేడ్చల్ బస్సు డిపో మేనేజర్ పరిమళకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. పలువురు మేడ్చల్ పట్టణంలో నివాసం ఉండే ఉదయగిరి ప్రాంత వాసులు డిపో మేనేజర్ ను కలిసి నెల్లూరు జిల్లాలోని ఉదయగిరికి తిరిగి బస్సు సేవలను ప్రారంభించాలని అందజేసిన వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో మేడ్చల్ డిపో నుండి ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లాలోని ఉదయగిరికి బస్సు సేవలు ఉండేవని, గత సంవత్సరం నుండి సేవలను నిలిపివేయడంతో మేడ్చల్ బస్సు డిపో నుండి ఉదయగిరికి వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కావున తమ వినతిని పరిశీలించి ఆర్టీసీ అధికారులు తిరిగి సేవలను ప్రారంభించాలని కోరారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, భార్గవ్ నాయుడు, కృష్ణ, మాధవరెడ్డి, బాలకృష్ణ, కేశవ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్



**బషీరాబాద్ జనవరి 2 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం లోని కోర్విచేడ్, రెడ్డి ఘనాపూర్ గ్రామం నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచులు పోలీస్ నవీన్ రెడ్డి, బసంత్ ముదిరాజ్ శుక్రవారం బషీరాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యేఎం నారాయణ రావు మహారాజ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో మాజీ ఎమ్మెల్యే ఇద్దరు సర్పంచులను అభినందిస్తూ ఆశీర్వదించారు. ప్రజలకు సేవ చేస్తూ ఊరు అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు, ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మాజీ మంత్రివర్యులు ఎం చందు మహారాజ్ తనయుడు ఎం రాకేష్ మహారాజ్ కూడా వారికి అభినందనలు తెలిపారు.

## వికారాబాద్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 02(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా అధికారి పి. వెంకట్ రెడ్డి ఆఫీస్ ఆవరణలో రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన వాహనదారులు, సిబ్బందితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వికారాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లే రహదారిపై హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోతే కలిగే ప్రమాదాలు, రోడ్డు భద్రత నియమాలు పాటించకపోతే జరిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిబ్బంది, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## అవసరమైన యూరియా అందుబాటులో ఉంది

– జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజరత్నం



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 2 (ప్రజా జ్యోతి) :** యాసంగి పంటకు అవసరమైన యూరియా జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం తెలిపారు. అన్ని మండలాల్లోని డీలర్ల వద్ద యూరియా నిల్వలు ఉన్నాయని, ప్రస్తుతం జిల్లాలో 3545 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని చెప్పారు. రైతులు అవసరాన్ని బట్టి డీలర్ల వద్ద యూరియా పొందవచ్చని తెలిపారు. యూరియా కొనుగోలులో ఇబ్బందులు ఉంటే వ్యవసాయ శాఖకు తెలియజేయాలని ఆయన కోరారు.

## సీఐ వెంకట సుబ్బారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి) :** నూతన సంవత్సర శుభ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి శుక్రవారం కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావుని, డిఐ కొండలరావు, ఎస్సైలు రామకృష్ణ, చంద్రశేఖర్ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రజలకు ఎలాంటి సమస్య అయినా పరిష్కరించి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సహకరిస్తూ ఉంటానని అన్నారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జె పురేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలు పరిష్కరిస్తూ ఉంటున్న పోలీసు అధికారులకు పేరుపేరునా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్, ఎస్ శ్రీధర్ రావు, రమేష్ తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాపిరెడ్డి నగర్లో మహిళా భవనం ప్రారంభం



**కూకట్ పల్లి, జనవరి 03 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బ్లాక్. సి, రోడ్ నెం-3లో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా భవనాన్ని వివిధ పొదుపు సంఘాల సభ్యులు, స్థానిక మహిళా నేతలు కలిసి ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పొదుపు సంఘాల కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా ప్రభుత్వం మహిళా సంఘాల భవనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు తెలియజేస్తూ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే అరెకెపుడి గాంధీకి, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ లతో పాటుగా సంబంధిత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

## టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**బాలానగర్, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి) :** నూతన సంవత్సరం (2026) సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని వారి కార్యాలయంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సలీం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## శకల్ల అంగన్వాడీలో సామాజిక వేడుకల కార్యక్రమం

బుగ్గారం జనవరి 2 (ప్రజాజ్యోతి): బుగ్గారం మండలం శకల్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సామాజిక వేడుకలలో భాగంగా శుక్రవారం శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా 0–6 సంవత్సరాల వయస్సు గల పిల్లల బరువులు కొలిచి, నార్మల్, లోప పోషణ, తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించారు. లోప పోషణతో బాధపడుతున్న పిల్లలకు తగిన పోషకాహారం అందించే విధానాలపై తల్లిదండ్రులకు



అవగాహన కల్పించారు. అలాగే 3–5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని,అంగన్వాడీ ద్వారా అమలు చేస్తున్న ప్రీ స్కూల్ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్స రమేష్,ఉప సర్పంచ్ నార్ల బుచ్చయ్య,పంచాయతీ కార్యదర్శి ఎస్.రజిత,వార్డ్ సభ్యురాలు నంది అంజలి, పల్లె దవాఖాన ఎమ్ ఎల్ ఎచ్ పి సహన్య, ఏఎన్ఎమ్ రజిని, ఆశా వర్కర్లు స్వప్న,పుష్పలత, అంగన్వాడీ టీచర్లు పర్స తబిత, జక్క శ్రీదేవి,తల్లులు, గరిణీలు తదితరులు హాజరయ్యారు.

## ఉప సర్పంచ్ మేరుగు జానీ కి అభినందనల వెల్లువ,

ఎండపల్లి,జనవరి 2,(ప్రజా జ్యోతి), జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి ఉపసర్పంచ్ గా ఇటీవల ఎన్నికైన మెరుగు జానీ (జంపయ్య) కు, శుక్రవారం రోజున ప్రముఖులు, సన్నిహితులు,గ్రామ




పంచాయతీ ప్రాంగణంలో కలిసి అభినందనలు తెలిపారు, వీరిలో మాజీ సర్పంచ్ న్యాయవాది ఏలేటి సత్యనారాయణ రెడ్డి,వారి కుమారుడు కళ్యాణ్ రెడ్డి,ఏలేటి చంద్ర రెడ్డి, ఏలేటి లచ్చి రెడ్డి , వార్డు సభ్యులు మేకల సంతోష్ కారోబార్ బొంగాని హరీష్ , తదితరులు ఉన్నారు,

## జగిత్యాల వైద్యుడికి దక్కిన అరుదైన అవకాశం


**మెడిసిన్ అప్డేట్ 2026 లో డాక్టర్ శంకర్ వ్యాసం ప్రచురణ.**

జగిత్యాల టౌన్,జనవరి 02,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు,సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ భీమనాతిని శంకర్ కు అరుదైన అవకాశం దక్కింది. మెడిసిన్ అప్డేట్ 2026 వైద్య గ్రంథంలో డాక్టర్ శంకర్ వ్యాసం ప్రచురితమైంది.వైద్య రంగంలో కొత్త



కొత్త అంశాలు, ఆవిష్కరణలతో ప్రతి సంవత్సరం న్యూఢిల్లీలోని జేపీ బ్రదర్స్ ద్వారా ప్రచురితమయ్యే మెడిసిన్ అప్డేట్ 2026 వైద్య గ్రంథంలో డాక్టర్ శంకర్ వ్రాసిన శ్వాసకోశ ఉబ్బస వ్యాధులు ఆధునిక చికిత్స పద్ధతులు అనే వ్యాసం ప్రచురితమైంది. ఈ వైద్య గ్రంధాన్ని ఈనెల 29న బీహార్ రాజధాని పాట్నాలో జరిగే ఫిజిషియన్ల జాతీయ సదస్సులో ఆవిష్కరించనున్నారు. ఇలాంటి అరుదైన అవకాశం దక్కడంతో డాక్టర్ శంకర్ ఈ సందరరేగా తన గురువులకు, సహచర వైద్య మిత్రులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.వైద్య వృత్తిలో ఉండే ప్రతి వ్యక్తికి ఉపయోగపడే వైద్య గ్రంథంలో జగిత్యాల ప్రాంతానికి చెందిన డాక్టర్ శంకర్ వ్యాసం ప్రచురితమవడం పట్ల పలువురు వైద్యులు డాక్టర్ శంకర్ ను అభినందించారు.

## బైక్ స్కిడ్ ఆర్టీసీ కండక్టర్ మృతి.



వేములవాడ, జనవరి, 2: ప్రజాజ్యోతి. వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామముకు చెందిన రాచర్ల రాజేశం తండ్రి భూమయ్య వేములవాడ ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. రోజులాగే తనువిధులు నిర్వర్తించుకొని డిపో నుంచి ఇంటికి వెళుతుండగారోడ్డుమార్గమధ్యంలోమూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి కింద పడిపోయి అక్కడికక్కడేమరణించాడు. అతనిని ప్రభుత్వఏరియా ఆసుపత్రికి తీసుకొనిపోగా, ఆసుపత్రిలోనిడాక్టర్స్ అప్పటికేమరణించినట్లు ధ్రువీకరించారు.పోస్ట్ మార్టం చేసిబాడీని ఇంటికి పంపించారు.మృతునికి తల్లి,తండ్రి, భార్య,ఇద్దరు ఆడపిల్లలుఉన్నారు. ఎలాటిస్థిరచరస్తులులేవు అతను ఉద్యోగం చేస్తేనే బ్రతుకుచున్నాము అని అతని భార్య రోదిస్తూ చెప్పింది.ప్రభుత్వం తగిన విదంగాఆదుకోవాలి అని సర్పంచ్ సంధ్య తిరుపతి కోరారు.

## జగిత్యాల లోని టిఫిన్ సెంటర్ లో చెట్నీ లో బల్లి

**అధికారుల పర్యవేక్షణ లోపం**

**మొక్కుబడిగా అధికారుల తనిఖీలు**

**ఎతీరు మార్చుకొని హెూటల్ యజమానులు**

జగిత్యాల టౌన్, జనవరి 02, ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలోని తాహసిల్ చౌరస్తా వద్ద గల ఓ టిఫిన్ సెంటర్లో మధ్యాహ్నం వినియోగదారులు టిఫిన్ చేస్తున్న సందరరేగా చట్నీలో బల్లి రావడంతో అందరినీ ఆందోళనకు గురి చేసింది. టిఫిన్ చేస్తున్న వ్యక్తులను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని సంబంధిత ఆసుపత్రి వైద్యులు ధ్రువీకరించారు.అయితే చికిత్స పొందుతున్న అశ్విని, లక్ష్మి, మంగ, శిరీష, నక్క లావణ్య, అన్విక, చంద్రయ్య, తిరుపతి, రాజశేఖర్, మరో ఇద్దరు చిన్నారులు ఉన్నారు.గత ఏడాది కూడా ఈ టిఫిన్ సెంటర్లో పలు మార్లు చోటు చేసుకున్న సంఘటనలు స్థానికులకు తెలిసినవి.ఇదే టిఫిన్ సెంటర్లో మరో సారి చోటుచేసుకోవడం హెూటల్ నిర్వహకుల నిర్లక్ష్యంపై పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇన్ని సార్లు జరిగిన కానీ యజమానులు శుభ్రత పాటించకుండా



వుంటున్నారు అని స్థానికులు చర్చించుకుంటున్నారు ఏమైనప్పటికీ జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని రెస్టారెంట్లు, హెూటళ్లలో మొక్కుబడిగా కాకుండా విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇలాంటివి జరిగినప్పుడు మాత్రమే అధికారులు స్పందించి తనికిలు చేస్తున్నారు తరువాత పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు ఇకనైనా అధికారులు కండ్లు తెరచి దృష్టి పెట్టాలి అని ప్రజలు వేడుకుంటున్నారు

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి,

### సర్పంచ్, గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,

ఎండపల్లి, జనవరి 2, (ప్రజా జ్యోతి) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో పారిశుధ్య నిర్వహణ కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ అన్నారు. ,గుల్లకోటలోని చికెన్ సెంటర్లు హెూటల్స్ ఫిష్ సెంటర్ల నిర్వాహకులతో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, చికెన్ ఫిష్ హెూటల్ లో నుండి బయట పడవేసే చేత్తపదార్థాలను డంపింగ్ చేయడం గురించి చర్చించడం జరిగింది. ప్రతి చికెన్ సెంటర్, హెూటళ్ ,ఫిష్ సెంటర్ ల నుండి ప్రతిరోజు సాయంత్రం , గ్రామ పంచాయతీ ట్రాక్టర్ తో డంపింగ్ చేయడం జరుగుతుందనీ ,దీనివల్ల కుక్కలు, చికెన్ సెంటర్ ల నుండి పాడైపోయిన ల చెత్త పదార్థాలను తినకుండా ఉంటుంది. తద్వారా వ్యాధులు



ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు, పారిశుద్ధ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, దీనికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు, చికెన్, ఫిష్, హెూటల్ ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మున్నారు కాపు పటేల్ సంఘము ఆధ్వర్యంలో గెలిచినా సర్పంచ్ సభ్యులు సన్మానం.

వేములవాడ జనవరి, 2: ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణం లోని పటేల్ సంఘము వారు శుక్రవారం రోజున ఉదయం పటేల్ సంఘ సభ్యులు అయిన నూతనముగా సర్పంచ్ లు ఎన్నిక కాబడిన ఎదురగట్ల సర్పంచ్ కడారి సంధ్య తిరుపతి,చీర్లవంచ సర్పంచ్ కొలుగురి. కిరణ్మయి మధు, వార్డ్ మెంబర్స్, సోయినేని లతికారాజు, బొడ్డు దేవమ్మ అంజయ్య, కొలుగురి. మహేష్, కొలుగురి. మధు, తోట. శేఖర్. లను సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సారా. శ్రీనివాస్ మాట్లాడుచు గెలిచినా వారు అందరిని కలుపుకొని, గ్రామభివృద్దె ధ్యేయంగా పని చేయాలి అని పటేల్స్ విలువలు పెంచాలి అన్నారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పొంచెట్టి. శంకర్ జిల్లా ప్రచారకారదర్శి బొప్ప. బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గోలి. తిరుపతి, పటేల్ సంఘము గౌరవ అధ్యక్షులు వెలిచాల.



మల్లేశం, ప్రధాన కార్యదర్శిలు చెక్క దేవయ్య, బండి. అంజయ్య, ముఖ్య సలహాదారులు సాయిని. అంజయ్య, మడిపల్లి.నారాయణ, బండి.దేవయ్యపుల్కమ్. నారాయణ, పుల్కమ్.హన్మయ్య, గోలి.వెంకటి,బొడ్డు.రవి,బొడ్డు.రాజయ్య,తదితరులు పాలుగోన్నారు.

## పెన్షన్లు వెంటనే పెంచాలి: ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి అంబాల నరేష్ మాదిగ డిమాండ్

పెద్దపల్లి జనవరి 2 (ప్రజాజ్యోతి) వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు అందుతున్న చేయూత పెన్షన్లను వెంటనే పెంచాలని ఎంఆర్పీఎస్ పెద్దపల్లి మండల ఇన్చార్జి అంబాల నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు గడుస్తున్నా, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు పెంచకపోవడం ఏమాత్రం సరికాదన్నారు. హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తే, చేయూత పెన్షన్ దారుల ఆగ్రహానికి



గురికాక తప్పదని హెచ్చరించారు. ఎన్నికల సందరరేగా ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు రూ.4,000, వితంతువులకు రూ.4,000, గీత కార్మికులు, బీడీ కార్మికులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 చొప్పున పెన్షన్లు చెల్లించాలని కోరారు. అంతేకాకుండా, పెన్షన్ల పెంపులో జరిగిన 20 నెలల బకాయిని కూడా వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు రాష్ట్రంలో అత్యంత బలహీన వర్గాలేనని, వారి జీవన భద్రతకు పెన్షన్లే ఆధారమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆలస్యం వీడితేనే ఈ వర్గాల అభిమానాన్ని చూరగొనగలదని అంబాల నరేష్ మాదిగ స్పష్టం చేశారు.

## అంతర్జాతీయ స్థాయి రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో పారమిత విద్యార్థి ప్రతిభ.

కరీంనగర్ టౌన్, జనవరి 2( ప్రజాజ్యోతి) స్థానిక నగరంలోని మంక మ్మతోటలోని



పారమిత ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి రాచమల్ల ఆద్య ఇటీవల రీడ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే రీడ్ ఇండియా సెలబ్రేషన్ అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొని గ్రాండ్ ఫినాలేకు ఎంపికైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి తెలిపారు.దేశవ్యాప్తంగా విద్యార్థులలో పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించి విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశ్యంతో రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో చదువు.. ఆలోచించు.. స్పందించు.. అనే లక్ష్యంతో పోటీలను నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన ఈ రీడ్ ఇండియా పోటీలలో పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థి పాల్గొని తన అదుతే ప్రదర్శనతో మొదటి రెండు రౌండ్లను ఎదుర్కొని విజయవంతంగా గ్రాండ్ ఫినాలేకు ఎంపిక కావడం పారమిత పాఠశాలకు, జిల్లాకు గర్వకారణమని చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో అదతే ప్రతిభ కనబరచిన రాచమల్ల ఆధ్యను పాఠశాల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి. యు.ఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజి, కవిత ప్రసాద్, సమన్వయ కర్త శ్రీనాథ్, గైడ్ టీచర్ చంద్రసేన, ఉపాధ్యాయులు అభినందించారు.

## మల్కాపేటలో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక

కొనరావుపేట: జనవరి.02(ప్రజాజ్యోతి)





కొనరావుపేట మండలం మలకపేట గ్రామంలో శ్రీకృషD యూత్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు ఇందులో అధ్యక్షులుగా ఎక్కలాదేవి జలంధర్ ఉపాధ్యక్షులు ఎక్కలదేవి రాము కోశాధికారి ఎక్కలదేవి శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు ఈ సందరరేగా గ్రామాభివృద్ధి యువత సంక్షేమం సామాజిక సేవ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని సమావేశంలో అన్నారు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారుు

## యశ్వంతరావుపేటలో బీజేపీ నేత రామ్ సుధాకర్ రావు పర్యటన

**వార్డు సభ్యులకు సత్కారం, బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం**

బుగ్గారం, జనవరి 02(ప్రజాజ్యోతి): బుగ్గారం మండలం యశ్వంతరావుపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ సుధాకర్ రావు గురువారం పర్యటించారు. ఈ సందరరేగా గ్రామంలో పలువురిని పరామర్శించి, బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో యశ్వంతరావుపేట 1వ వార్డు నుంచి భారీ మెజారిటీతో విజయం సాధించిన మెడవేణి పుష్పలతను, అలాగే మద్దునూర్ వార్డు సభ్యుడు ఆకుల రాజును రామ్ సుధాకర్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వార్డు సభ్యులు ముందుండాలని సూచించారు. అనంతరం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రమాదవశాత్తు జారి పడటంతో చేయి రెండు చోట్ల విరిగి





శస్త్రచికిత్స చేయించుకున్న విద్యార్థి చేనవెని నిహాల్ (తండ్రి రవి)ను పరామర్శించారు. బాలుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కొల అంజన్న తండ్రి కొల లచ్చన్న కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బీజేపీ కార్యకర్త దిటీ లక్ష్మణ్ తాత దిటీ ఎల్లయ్య మృతిపై కూడా సంతాపం తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మంచే రాజేష్, జాతీయ జనతా పార్టీ బుగ్గారం మండల అధ్యక్షుడు మెడవేణి శ్రీధర్, మండల కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లపల్లి ముదిరాజ్ సంఘ అధ్యక్షులు గా పిట్ల దేవయ్య

ఎల్లారెడ్డిపేట జనవరి 2 (ప్రజా జ్యోతి) రాచర్ల గొల్లపల్లి ముదిరాజు సంఘం పాలకవర్గాన్ని శుక్రవారం ఎన్నుకోన్నారు ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా పిట్ల దేవయ్య ఉపాధ్యక్షులు పిట్ల నాగరాజు కోశాధికారి బోయిని నారాయణ ప్రధాన



కార్యదర్శి పిట్ల చంద్రశేఖర్ ముఖ్య సలహాదారులు దాసరి సత్తయ్య ఎన్నుకొన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ

### సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్

కోనరావుపేట: జనవరి.02(ప్రజా జ్యోతి) కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలోని పాఠశాలలో సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్ ఆకస్మికంగా పర్యటన నిర్వహించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిమాణం,





పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందరరేగా వంటశాల పరిశుభ్రతను పరిశీలించి, వంట చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. పిల్లలకు పోషకాహారం సక్రమంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో ముచ్చటించి భోజనం రుచి, నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి నాయిని రాజయ్య పాల్గొన్నారు

## ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి. డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి

కరీంనగర్ టౌన్, జనవరి 2 (ప్రజాజ్యోతి) భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నాయకుల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి రఘుపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ నేడు పట్టించుకోవడం




లేదన్నారు . మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు . దేశంలో అధిక శాతం ఉన్న యువత ఉద్యోగాలు లేక వారి భవిష్యత్తు అందాకారంగా మారిందని అన్నారు .ఉద్యోగ కల్పన మీద పాలకులు దృష్టి సారించడం లేదని వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటినీ భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు .రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఆయన అన్నారు . వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో నాయకులు అరవింద్ ,విజయ్ ,చందు ,అజయ్ , ఉదయ్ సింగ్ .మహేష్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

### మాదారం ప్రభు యేసు
## ప్రార్ధన మందిరంలో ఉపవాస ప్రార్ధనలు



**కారేపల్లి, జనవరి 2, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామములో శుక్రవారం ప్రభు ఏసు ప్రార్ధన మందిరంలో ఉపవాసం దీక్షలు ప్రారంభించారు. ఈ ఉపవాస దీక్షల ప్రారంభోత్సవకులు అక్బర్ ఖాన్ సికింద్రాబాద్ వాక్య బోధన చేశారు. క్రైస్తవులు ఎలా ఉండాలి, ఎలా నడవాలి, ఉపవాసాలు ఎలా చేయాలి, దేవుడికి ఎంత దగ్గర ఉండాలి, మనం దేవుడికి భయపడుతున్నామా, మనము దేవునికి దగ్గరగా ఉన్నామా, ప్రజలందరిని గౌరవిస్తున్నామా,మనం క్రైస్తవులుగా ఉన్నాం క్రైస్తవులంటేనే ప్రేమ తత్వం కలిగి ఉండాలి అందర్నీ గౌరవించాలి అందర్నీ ప్రేమించాలి అందరి కొరకు ప్రార్ధనలు చేయాలి అని బోధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాగం నాగేశ్వరరావు -రూప, గ్రామ సర్పంచి ఉమా నరేష్, రవి, పాపినేని సత్యనారాయణ,కాసాన్ లక్ష్మీనారాయణ, కుర్ర శీను, మోతిలాల్, శ్యామలాల్, పాపిని నాగేశ్వరరావు, బాగం వెంకట అప్పారావు, కిట్టు, కొల్లి శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు, టిసిసి తెలంగాణ రాష్ట్ర నాయకులు తన్నీరు మధుసూదన్ రావు, తిమోతి జయరాజ్ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి ప్రెస్ క్లబ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు
– వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్



**కారేపల్లి, జనవరి 2, ప్రజా జ్యోతి:** కారేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులకు శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి శ్రీనివాసరావు కు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచన మేరకు సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ వీర ప్రతాప్ పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా సర్పంచ్ టోని మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులకు , ప్రజలకు మధ్య వారధిగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమాజ సేవలో తమ వంతు పాత్రను పోషిస్తున్న పాత్రికేయుల క ృషి చాలా గొప్పది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఏపూరి లక్ష్మీనారాయణ, కొండపల్లి వెంకటేశ్వర్లు, పగడాల నాగేశ్వరరావు, తేళ్ళ శ్రీనివాసరావు, కొత్తూరు శ్రీనివాసరావు, బానోతు బాలు నాయక్, ముక్క వెంకటేశ్వర్లు, ధరావత్ కళ్యాణ్, జంగా నరేష్, కేతిమల్ల సురేష్, కందుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### సుందర్ నాయక్‌కు
## నివాళ్లు అర్పించిన సర్పంచ్ హీరా లాల్



**కారేపల్లి, డిసెంబర్ 2, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కాంగ్రెస్ మొదటి తరం సీనియర్ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగలరావు ముఖ్య అనుచరులు, భాగ్యనగర్ తండా వాసి గుగులోత్ సుందర్ నాయక్ ( 96) శుక్రవారం వ ృద్యాప్య కారణం తో మరణించారు, ఈ విషయం తెలిసిన భాగ్యనగర్ తండ సర్పంచ్ బానోత్ హీరాలాల్ మ ృతుని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల తో ఘన నివాళ్లు అర్పించారు, ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సభ్యులు బానోత్ రాంచందర్, సీనియర్ నాయకులు బానోత్ రాందాస్, వాంకుడోత్ హతీయ, లావుడ్యా ఈర్య, గాంధీ, రాంబాబు, దిలీప్, అశోక్, నగేష్, సుమ, లీలా, సుందర్ నాయక్ కుమారులు, లాల్ చంద్,లక్ష్మిదాస్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచ్ రాందాస్‌ను
## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



**కారేపల్లి, జనవరి 2,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని సూర్యతండా గ్రామ సర్పంచ్ బానోత్ రాందాస్ ను శుక్రవారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పరామర్శించారు. ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు ఈ విషయం తెలుసుకున్న రాములు నాయక్ రాందాస్ నాయక్ ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వారి వెంట మండల మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మండల నాయకులు అజ్మీర వీరన్న, వార్డు సభ్యులు చందవత్ హరిదాస్, నాయకులు భూక్య రాంకిషోర్, జర్పుల ప్రసాద్, గుగులోత్ హారు, భూక్య రాములు, బాణోత్ కోటియా తదితరులు పాల్గొన్నారు.

### మట్టా దయానంద్‌కు
## జన్మదిన శుభాకాంక్షలు ఏఎంసి దోమ ఆనంద్
– భారీ బైక్ ర్యాలీని జయప్రదం చేయండి ఏఎంసి



**సత్తుపల్లి జనవరి02(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేయాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు శుక్రవారం తెలిపారు. శనివారం ఆయన పుట్టినరోజు సందరరేగా ఉదయం 9:30 నిమిషాలకు సత్తుపల్లి పట్టణం వెంగళరావు నగర్ కాలనీ నుండి హనుమాన్ నగర్ మీదుగా వేంసూర్ రోడ్డు లో రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ ఏర్పాటు చేస్తున్నట్లు, అనంతరం రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో పుట్టినరోజు వేడుకలు, ఆషా స్వఛరేద సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు, నిర్వహించబ డుతున్నాయి కాబట్టి పట్టణ ప్రజలు,సత్తుపల్లి,వేంసూర్, పెనుబల్లి,కల్లూరు, తల్లాడ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, మహిళ యూత్ సభ్యులు, మహిళలు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 2, ప్రజా జ్యోతి** స్థానిక ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈవీఎం గోడౌను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు, సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, పూసపాటి సాయి క ృష తదితరులు పాల్గొన్నారు.







## రక్తదాన శిబిరం విజయవంతం చేయండి: చిట్టి నాయన





**సత్తుపల్లి జనవరి02 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పుట్టినరోజు సందరరేగా రామానగరం గ్రామపంచాయతీలో శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గంగారం ప్రదాత సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) గంగారంలో రక్తదాన శిబిర పోస్టర్ ను మధుబాబు యూత్ సభ్యులతో ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎంతోమందికి వైద్య సేవలు అందించి, రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి, ఎంతోమందికి ప్రాణాలను కాపాడిన చరిత్ర మట్టా కుటుంబానికి ఉందని, అదే ఉద్దేశంతో రామనగరంలో ఉదయం 10:30 నిమిషాలకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేపిస్తున్నామని, ప్రతి ఒక్కరు రక్తం దానం చేసే విధంగా ఉండాలని,దాని వల్ల ఎంతోమందికి ప్రాణం నిలిపిన వారము అవుతామని అన్నారు.

**మధుబాబు దాత ృత్వం 50 కేజీల బియ్యం పంపిణీ..**

దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గంగారం పాత ఎస్సీ కాలనీలో తగరం వెంకటేశ్వరరావు గత కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మ ృతిచెందినాడు. విషయం తెలుసుకున్న దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) వాళ్లు నిరుపేదలకు కావడంతో 50 కేజీల బియ్యం మధు యూత్ సభ్యుల ద్వారా అందజేశారు. అదేవిధంగా జలగం నగర్ 1 తిరుమల కొండ దుర్గయ్య రాత్రి గుండెపోటుతో మరణించగా, విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కాకర్ల రేవతి ఆయన మ ృతదేహానికి నివాళు లర్పించి,సంతాపం వ్యక్తం చేశారు. మ ృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,వార్డు మెంబర్లు ఉన్నారు.

## ప్రతి రైతుకు యూరియా అందేలా పటిష్ట చర్యలు
– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి – రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దు
– అందుబాటులో 13 వేల 180 మెట్రిక్ టన్నుల స్టాక్, ఆందోళన అవసరం లేదు
– కొణిజెర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు
యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పోలీస్ కమీషనర్‌తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వ్యవసాయ సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కొణిజెర్ల మండలం కొణిజెర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పరిశీలించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో యూరియా కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ యూరియా గురించి రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 వేల 180 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 8822 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 917 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 944 మెట్రిక్ టన్నులు, గతంలో మన దగ్గర ఉన్న స్టాక్ 2495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.మొక్కజొన్న పండించే ప్రాంతాలలో యూరియా వాడకం అధికంగా ఉంటుంది గనుక అవి అధికంగా సాగు చేసే కొణిజెర్ల, చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో అధికంగా యూరియా సేల్ పాయింట్స్ ఏర్పాటుకు చేశామని, ప్రతి 2000 ఎకరాల సాగు విస్తీరా నికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టామని, కొణిజెర్ల మండలంలో ఉన్న 7 సేల్ పాయింట్స్ కు అదనంగా మరో 9 సేల్ పాయింట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరియా అందుబాటు లో ఉందని తెలిపారు.రైతులు, అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒకే రైతు అతని సాగు విస్తీరా నికి అవసరమైన దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ అవసరాల కోసం మాత్రమే యూరియా తీసుకొని వెళ్లాలని, అధికంగా యూరియా వాడకం వల్ల పంట సైతం దెబ్బ తింటుందని తెలిపారు.భవిష్యత్తులో యూరియా దొరుకుతుందో లేదో అనే అనుమానంతో ప్రస్తుతం అధికంగా కొనుగోలు చేసి స్టోర్ చేసుకుంటే యూరియా యొక్క నాణ్యత దెబ్బ తిని పంట నష్టం వచ్చే అవకాశం ఉందని, రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని రైతులకు కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏ డి ఏ కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, కొనిజర్ల మండల తహసీల్దార్ అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర క్రాస్ కంట్రీ
## ఛాంపియన్‌షిప్ గెలుపొందేన భద్రాద్రి జిల్లా అథ్లెట్లు
– విజయతలను అభినందించిన జిల్లా క్రీడా అధికారి పరమధామరెడ్డి





**కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 2: ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో హైదరాబాద్,గచ్చిబౌలి అథ్లెటిక్స్ స్టేడియం లో గురువారం ముగిసిన రాస్ట్రా క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్ లో భద్రాద్రి జిల్లా అథ్లెట్లు 19 మంది బాలికలు 10 కిలోమీటర్లు పరుగుపందెం విభాగంలో 25 పాయింట్లు సాధించి ఛాంపియన్‌షిప్ గెలుపొందారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.మహీధర్ శుక్రవారం తేలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మహిళాల 10 కిలోమీటర్లు పరుగుపందెంలో పాల్వంచ కు చెందిన ఉషారాణి,అకంపాలెం కు చెందిన టబు, పాల్వంచ కు చెందిన హర్షిత, శ్యామల ,మొదటి 10 స్థానాలలో మెరుగయన ఫలితాలు సాధించి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారని అదేవిధంగా ద్రాచలం కు చెందిన సరిత, కాచనపల్లి కి చెందిన దుర్గ. బాలికల 2 కిలోమీటర్లు పరుగుపందెంలో ముదు, అయిదు స్తానాలు సాధించారని తెలిపారు.ఈ సందర్భముగ క్రీడాకారుల ను, కోచ్ లు నాగేందర్, యెర్రయ్య, నాగరాజు, శివ లను భద్రాద్రి జిల్లా క్రీడా అధికారి ఎం.పరంధామరెడ్డి,రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. సారంగపాణి, జిల్లా అథ్లెటిక్స్ అధ్యక్షుడు జి.రాధాక ృష ,జాతియ్ కోచ్ నాగపురి రమేష్,స్పోర్ఆథర్టీ కోచ్ శ్రీనివాస అభినందించారు.

## బాలకార్మిక నిర్మూలన మనందరి బాధ్యత
– చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు
– జిల్లా ఎస్పి రోహిత్ రాజు



**కొత్తగూడెం క్రైమ్, జనవరి 2, ప్రజాజ్యోతి** జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్-%శ××% లో భాగంగా వివిధ శాఖల అధికారులతో శుక్రవారం తన కార్యాలయంలోని కానారేన్స్ హాల్ నందు ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లయిన కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఇల్లందు, మణుగూరు లో 05 ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేసి జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలనకు క ృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. అనంతరం వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్-%శ××% పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ.. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కిరాణ, మెకానిక్ షాపులలో, హెూటళ్లు, ఫ్యాక్టరీలలో, పనిచేస్తున్న బాల కార్మికులను, వదిలివేయబడిన, భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హెూమ్ కు పంపించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన, వెట్టి చాకిరీ చేయిస్తే వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. బాలల హక్కుల సంరక్షణ కోసం అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చిన్నపిల్లలు ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని భాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, డి డబ్ల్యూ ఓ స్వర లత లెనినా, సి డబ్ల్యూ సి సభ్యులు అంబేద్కర్, సాదిక్ పాషా, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ షరూద్దీన్, డీసీపీవో హరి కుమారి, ఆపరేషన్ స్మైల్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలి



**ఇల్లందు, జనవరి 2, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్ కోరారు. శుక్రవారం ఆ వార్డు ప్రజలతో కలిసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ మేనేజర్ అంకుషావళి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా జబ్బార్ మాట్లాడుతూ 10వ వార్డులో గత 30 ఏళ్లుగా సుమారు 50 కుటుంబాలు బోరు నీటిని వాడుతున్నారన్నారు. బోరు రిపేర్ కు కావడం వల్ల 5, 6 నెలలు గడుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీళ్లు కూడా 3, 4 రోజులకు ఒకసారి వస్తున్నాయన్నారు. అదే విషయాన్ని అనేకసార్లు మున్సిపల్ అధికారులు, నీటి సరఫరా సిబ్బందికి విన్నవించిన ఎలాంటి స్పందన లేదని తెలిపారు. దీంతో వేరే ప్రత్యామ్నాయం లేక వార్డు ప్రజలతో కలిసి మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాపాక వసంతరావు, భావనారాయణ, వలి, పొన్నం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే

- రేవంత్ భాష తీరు దారుణం
- కేసీఆర్‌ను ఉరి తీయాలంటారా?
- అలా అయితే రేవంత్‌ను పదిసార్లు ఉరితీయాలి
- హరీష్ రావు బబుల్ షూటర్ మాత్రమే
- మీడియాతో చిట్‌చాట్‌లో కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,జనవరి 2(ప్రజాజ్యోతి): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయంగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే పాలమూరు – రంగారెడ్డి



ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టిన కేసీఆర్‌ను ఉరి తీయాంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మీద సీఎం భాష సరికాదన్నారు. కేసీఆర్‌ను ఒకసారి ఉరితీయాలంటే రేవంత్ రెడ్డిని పదిసార్లు ఉరి తీయాలంటూ మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కవిత మాట్లాడుతూ.. ఈ సమావేశాలకు కేసీఆర్ వచ్చి సమాధానాలు చెప్పకపోతే బీఆర్ఎస్ పని ఖతం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాల్సిందే అని పట్టుబట్టారు. సభకు రాకుండా పిల్ల కాకుల మీద సభా సమయాన్ని వదలొద్దంటూ హితవుపలికారు. ఈ విషయంలో ఒక కూతురుగా తన రక్తం ఉడుకుతోందన్నారు. ఉద్యమకారుడిని ఉరితీయాలని అంటే రక్తం మరుగుతోందని చెప్పారు. శాసన మండలి వద్ద మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. నా రాజీనామా ఆమోదం కోరేందుకు మండలికి వచ్చాను. కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు సరికాదు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడి నోరు మూయించాలి. బీఆర్ఎస్ మనుగడ కొనసాగాలంటే ఆయన అసెంబ్లీకి రావాలి. నదీ జలాల అంశాన్ని పిల్లకాకుల మీద వదిలేయవద్దు. బీఆర్ఎస్‌లో బబుల్ షూటర్లకే డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్ పదవులు ఇచ్చారని కవిత వ్యాఖ్యానించారు. సొంత జిల్లా మహబూబ్ నగర్‌కు రేవంత్ తెచ్చిన ప్రాజెక్టులు ఎన్ని అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును ఉద్దేశించి కవిత మరోసారి తీవ్రమైన ఆరోపణలు చేశారు. హరీష్ రావు ఒక బచ్చా అని అన్నారు. ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప ఏం తెలుసు అంటూ హరీష్‌ను టా÷–గ్గ్ం÷ట్ చేస్తూ కవిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ సభకు రాకపోతే హరీష్ రావే అన్నీ చూసుకోవడం సరికాదని.. కేసీఆర్ సభకు వచ్చి సమాధానం చెప్పాలని కవిత వ్యాఖ్యలు చేశారు.

## అసెంబ్లీ సమావేశాల బహిష్కరణ

మొదటిపేజీ తరువాయి..

ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా మాకు అవకాశం ఇవ్వలేదు. సీఎంను విమర్శించవద్దని స్పీకర్ అంటే ఎలా? ప్రధానిని రాహుల్‌గాంధీ విమర్శించడం లేదా? మూసీ కంటే ముందు సీఎం నోరు ప్రక్షాళన చేయాలి. అసెంబ్లీని గాంధీభవన్, సీఎల్పీ సమావేశంలా రేవంత్ మారుస్తున్నారు. మేం ప్రశ్నిస్తే అడ్డగోలుగా చిల్లర మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. ఈ క్రమంలో నేటి అసెంబ్లీ సమావేశాన్ని బహిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రేపటి సభకు హాజరు కావొద్దని పేర్కొన్నారు. శనివారం ఉదయం తెలంగాణ భవన్ లో కృష్ణా నదీ జలాలు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. బీఏసీలో మాట్లాడిన మాటలు, తీసుకున్న నిర్ణయాలు వేరు అసెంబ్లీలో పెట్టినవి వేరు.. బీఏసీలో తీసుకున్న నిర్ణయాలు పెట్టకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మూసీకి సంబంధించి కొన్ని ప్రశ్నలను సభలో సంధించాం.. వాటిపై సమాధానాలు ఇవ్వకుండా సీఎం మాట్లాడుతున్నారు.. అసెంబ్లీని సీఎం బూతులమయం చేశాడని ఎద్దేవా చేశారు. ఇలా మాట్లాడిన స్పీకర్ ఆయనకి అడ్డు చెప్పలేదు.. బీఆర్ఎస్ కి సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోతే ఇక సభకు ఎందుకు రావాలని హరీష్ రావు ప్రశ్నించారు. మల్లన్న సాగర్ నుంచే నీరు తెస్తున్నారా అని అడిగాం.. మూసీ ప్రక్షాళనకు నడుము బిగించిందే బీఆర్ఎస్.. బాడీ షేమింగ్ కు ముఖ్యమంత్రి పాల్పడుతున్నారు.. రౌడీషీటర్స్ ఇంకా మంచిగా మాట్లాడుతారని హరీష్ రావు అన్నారు. ఇక, కేసీఆర్ పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు. మైక్ ఇవ్వకుండా శాసనసభలో కూర్చోవడం వేస్ట్.. స్పీకర్ పక్షపాత వైఖరికి నిరసనగా ఈ సెషన్ ను బీఆర్ఎస్ పార్టీ బహిష్కరిస్తుంది.. సభలో అందరికీ సమాన హక్కులు ఉండాలి.. సీఎం అడ్డగోలుగా మాట్లాడితే స్పీకర్ అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదని మాజీ మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు.

## అసెంబ్లీలో కాంగ్రెస్, మజ్లీస్ కుమ్మక్కు

### మజ్లిస్ కోసమే సభ పెట్టినట్లుగా ఉంది
### మండిపడ్డ బిజెపి ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

హైదరాబాద్,జనవరి2 (ప్రజాజ్యోతి): అసెంబ్లీలో కాంగ్రెస్, మజ్లీస్ కుమ్మక్కు అయ్యాయని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి మండిపడ్డారు. శాసనసభలో గంటల తరబడి మైక్‌ను మజ్లీస్‌కు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఓవైసీ కోసమే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ పెట్టిందా అని ఎద్దేవా చేశారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో రాకేశ్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. కాంగ్రెస్ సెక్యులర్ పదాన్ని మరిచిపోయిందని విమర్శించారు. హిందూ ఎమ్మెల్యేలను విస్మరిస్తుందని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఈ విషయాన్ని సరిదిద్దుతామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సర్కార్‌లో హిందూ ఎమ్మెల్యేలకు అవమానం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ ఎమ్మెల్యేలు ఉన్న చోట అభివృద్ధి ఎందుకు జరగడం లేదని ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. తమ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.500 కోట్లు ఇచ్చిందని ఓవైసీ అసెంబ్లీ సాక్షిగా చెప్పారని ప్రస్తావించారు. అత్యధిక పన్ను కడుతున్న హిందువుల సొమ్మును ముస్లింలకు దోచి పెడుతున్నారని ఆరోపణలు చేశారు. మూసీ ప్రాజెక్టుకు డీపీఆర్ లేదని.. తోక లేదని ఎద్దేవా చేశారు. దోచుకోవడానికి అప్పుడు కాళేశ్వరం.. ఇప్పుడు మూసీని తెరమీదకు తెచ్చారని దెప్పిపొడిచారు. గ్రామీణ తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంసం చేస్తోందని ఆరోపణలు చేశారు. భూముల ధరలు పెంచుకునేందుకే.. గ్రామాలను పట్టణీకరణ చేస్తోందని అన్నారు

# అయ్యప్ప నామస్మరణతో పులకించిన గుండ్రపల్లి

## ఆనందయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం

నెక్కొండ జనవరి 2 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని గుండ్రపల్లి సీతారామాంజ





నేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆనందయ్య గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ భక్తజన సందోహంగా, అత్యంత ఘనంగా జరిగింది. భజన సంకీర్తనలు, మాలాధారుల ఆధ్యాత్మిక నృత్యాల నడుమ జరిగిన ఈ వేడుక శబరిమల క్షేత్రాన్ని తలపించింది.ఈ ఆధ్యాత్మిక వేడుకలో భాగంగా నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వామివారిని దర్శించుకున్న వందలాది మంది భక్తులకు ఆలయ కమిటీ వారు రుచికరమైన ప్రసాద వితరణ చేశారు. వచ్చిన ప్రతి భక్తుడు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి తృప్తిగా వెనుదిరిగారు. అన్నదాన సేవలో గ్రామ యువత, భక్తులు స్వచ్ఛందంగా పాల్గొని ఆధ్యాత్మిక స్ఫూర్తిని చాటారు. మాలాధారుల కోసం నూతన కుటీర భవనాన్ని నిర్మించిన దాతలు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయవాది సానేపల్లి రామలక్ష్మణ రెడ్డి, డాక్టర్ తేజస్విని రెడ్డి దంపతులను గ్రామస్తులు ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాసు మల్లికార్జున్ రెడ్డి, అనూరాధ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు. రామాలయ కమిటీ, అయ్యప్ప స్వాములు మరియు గ్రామస్తుల సమన్వయంతో జరిగిన ఈ మహోత్సవం భక్తి పారవశ్యంలో ముంచెత్తింది.

# జలజగడం పరిష్కారానికి కమిటీ



మొదటిపేజీ తరువాయి..

ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్–ఇన్–చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్–ఇన్–చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు ఛైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అచిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్–2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీని వేసింది.ఈ కమిటీని నోట్గి÷ చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది.

## గూడ్స్‌కి వాహనాలపై 7.5శాతం లైఫ్‌టాక్స్

మొదటిపేజీ తరువాయి..

త్వరలో ఢిల్లీ మాదిరిగా ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. డ్రైవింగ్ స్కూల్స్‌పై కూడా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వాహన సారథిలో తెలంగాణ చేరలేదని చెప్పుకొచ్చారు. దేశంలో 29 రాష్ట్రాలు వాహన సారథిలో చేరితే తెలంగాణ మాత్రం చేరలేదని.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని వాహన సారథిలో చేర్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీపై సెస్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక , మహారాష్ట్ర ,గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ద్విచక్ర వాహనాలకు రూ.2 వేలు, లైట్ మోటార్ వాహనాలకు రూ.5 వేలు , హెవీ వాహనాలకు రూ.10 వేలు రోడ్ సేఫ్టీ సెస్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలకు మాత్రమే రోడ్ సేఫ్టీ సెస్ విధించినట్లు వివరించారు. ఆటోలు ,ట్రాక్టర్లకు ఇది వర్తించదని స్పష్టం చేశారు. మరణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే జరుగు తున్నాయని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇటీవల ఒక ప్రకటన చేశారని ప్రస్తావించారు. జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తాము రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని.. విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు.



ఇందుకోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, పలు పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. రోడ్డు భద్రతాపై విద్యార్థులకు, ప్రతి పౌరుడుకి అవగాహన కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. యూనిసెఫ్ సహకారంతో పలు పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చడానికి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని వెల్లడించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రంలో వెయ్యి మంది రవాణా శాఖ అధికారులు ఉంటే ..1. 80 లక్షల వాహనాలు ఉన్నాయని..ఒక్కొక్కటిగా వాహనాలు పరిశీలించడం కుదరదని చెప్పుకొచ్చారు. ఎవరికీ వారే స్వయంగా వాహనాల ఫిట్‌నెస్ చూసుకోవాలని.. రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. వికారాబాద్ బస్సు ప్రమాదంలో ఎవరో చేసిన తప్పిదానికి అమాయకులు చనిపోయారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ విద్యార్థులు, ఇతర పాఠశాలల్లోని విద్యార్థులు రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు , అధికారులు, విద్యార్థులు అందరూ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని మార్గనిర్దేశం చేశారు. బ్లాక్ స్పాట్‌లను నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అతి వేగాన్ని కట్టడి చేసేలా కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రోడ్ సేఫ్టీ మంత్‌పై లేఖ రాశారని ప్రస్తావించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రోడ్ సేఫ్టీపై ప్రజలు, అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. గూడ్స్ ఆటోలకు , తేలికపాటి వాహనాలకు మాత్రమే త్రైమాసిక టాక్స్ నుంచి లైఫ్ టాక్స్‌లోకి తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. దాదాపు రూ.1000 కోట్లు టాక్స్‌ను ప్రభుత్వం నష్టపోయిందని అన్నారు. హైదరాబాద్‌లో ఈరోజు ఎయిర్ క్వాలిటీ 300 దాటిందని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఈవీ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు పెరుగుతాయని.. దీంతో కాలుష్యాన్ని అరికడుతున్నామని చెప్పుకొచ్చారు. స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని.. 15 ఏళ్లు దాటిన వాహనాలు ఈ స్క్రాప్ పాలసీలోకి వస్తాయని వెల్లడించారు.

## మూసీ ప్రణాళికలను స్పష్టం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన వికారాబాద్ నుంచి చేస్తారా? మధ్యలో నుంచి చేస్తారా అని ప్రశ్నించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉందని అడిగారు. ప్రపంచంలో కాలుష్యంలో మూసీ 8వ స్థానంలో ఉందని తెలిపారు.మూసీ ? ఈసా నదులు కావు.. అవి ఇప్పుడు సీవరేజ్ ఎ÷–లాంట్లు అని అక్బరుద్దీన్ విమర్శించారు. నగరంలోని మురుగు అంతా మూసీ నదిలోకే వెళ్తోందని తెలిపారు. గండిపేట జలాశయంలో కూడా మురుగు నీరు కలుస్తుందని అన్నారు. దశాబ్దాల కింద నిర్మించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లో పూడిక తీసి, వాటి సామర్థ్యం పెంచాలని కోరారు. నీటి నిల్వ సామర్థ్యం పెంచితే గోదావరి జలాలను తరలించవచ్చని తెలిపారు. చార్మినార్ వద్ద మూడేళ్ల కిందట మొదలుపెట్టిన పెడస్ట్రేరియన్ ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు.



## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

సంవత్సరం వందల్లో మావోయిస్టులు పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. ఇది మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బే అని చెప్పుకోవచ్చు. తాజాగా మరోసారి మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. మరో కీలక నేత పోలీసుల ముందు లొంగిపోయారు. మావోయిస్టు ముఖ్య నేత బర్సే దేవా.. డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. దేవా మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తున్నారు. మావో అధినేత హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ సాయిధ బలగాల వ్యవహారాలను బర్సే దేవా చూస్తున్నారు. హిడ్మా, బర్సే దేవా ఒకే గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. మావోయిస్టు పార్టీకి ఆయుధాల సరఫరాలో దేవా అత్యంత కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు డీజీపీ ముందు దేవా లొంగిపోగా. అతడి నుంచి మౌంటెన్ ఎల్ఎంజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దేవాతో పాటు మిల్టీ ఆపరేషన్ సభ్యులు కూడా సరెండర్ అయ్యారు. శనివారం బర్సే దేవాను మీడియా ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉంది. దేవా లొంగిపోవడం, తదితర వివరాలను డీజీపీ మీడియా సమావశంలో చెప్పనున్నట్లు తెలుస్తోంది

## మాంజా పంజా.. తస్మాత్ జాగ్రత్త

మొదటిపేజీ తరువాయి..

పడే మాంజా దారం మృత్యవకు కారణం అవుతోంది. ఇది శోచనీయం. మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ ? చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవలి కాలం లో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చిక్కి తీవ్ర గాయాలపాలైన ఘటనలు కలకలం రేపాయి. బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్ మెంట్లు, మేడలపై నుంచి గాలిపటాలు ఎగురవేయడం కారణంగా మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటం కారణం గా ప్రమాదాలకు దారి తీస్తోంది. చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్స్ ÷బైర్‌తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహచూర్ణం పూత ఉండటంతో అత్యంత పదునుగా, ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒక్కసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంది. మానవులకే కాదు, పక్షులు, ఇతర మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. పిచ్చుకలు, కాకులు, గద్దలు, రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మృతి చెందుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. వీధి కుక్కలు, పశువుల కాళ్లకు దారాలు



చుట్టుకుని గాయాలవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా మాంజా అమ్మినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సైరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సైబరాబాద్ లో ఈ సంవత్సరం చైనీస్ మాంజా విక్రయదారులపై 53 కేసులు నమోదయ్యాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు తనలిఖీలు చేపట్టారు. చైనీస్ మంజా అమ్మకాలపై నిషేదం ఉందని, అమ్మితే కఠినచర్యలు తప్పవవని సైబరాబాద్ పోలీసుల సూచనలు చేశారు. చైనీస్ మాంజా, నైలాన్, గాజు లేదా మెటల్ కోటింగ్ ఉన్న చైనీస్ మాంజాను అమ్మవద్దు, కొనవద్దన్నరు. చైనీస్ మాంజా విక్రయం, నిల్వ, రవాణా చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఇంటి పైకప్పులు, టెర్రస్ ల పై గాలిపటాలు



ఎగరవేసేటప్పుడు అదనపు జాగ్రత్తలు తప్పనిసరి. గోడ అంచులు లేని మి÷–దదె పై నుంచి కింద పడే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు లేదా పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలి. రోడ్లు, ప్రధాన రహదారులు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయ కూడదు.విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, సెల్ టవర్ల సమీపంలో గాలిపటాలు ఎగరవేయడం ప్రమాదకరం. విస్తృతమైన బహిరంగ ప్రదేశాలు, మైదానాలను మాత్రమే గాలిపటాలు ఎగురవేయడానికి అనువైనవి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. తద్వారా ప్రమాదలను కొంతవరకు నివారించవచ్చు. రోడ్డుపై వేలాడుతున్న గాలిపటాల దారాలు కనిపిస్తే వెంటనే జీహెచ్ఎమ్సీ అధికారులకు సమాచారం ఇవ్వాలి. తెగిపోయిన గాలిపటాల దారాలను రోడ్లు, చెట్లపై కనిపిస్తే సురక్షితంగా సేకరించి జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలి. చెట్లపై లేదా విద్యుత్ తీగలపై చిక్కుకున్న దారాలను స్వయంగా తొలగించే ప్రయత్నం చేయకూడదు.వాహనదారులు గాలిపటాల సీజన్‌లో మితవేగంతో ప్రయాణించాలి.చిన్న పిల్లలను రోడ్లపై లేదా జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయడానికి అనుమతించకూడదు.చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చట్టవిరుద్ధంగా చైనీస్ మాంజా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967